గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 145, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, ఆదివారం - 30- జూన్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## రసాయన పరిశ్రమలో పేలుడు.. తప్పిన పెను ప్రమాదం



హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లోని పరిశ్రమల్లో వరుస పేలుడు ఘటనలు కలకలం సృష్టిస్తున్నాయి. శుక్రవారం షాద్నగర్లో

## నూతన శిక్షాస్మృతుల అమలు వాయిదా వేయండి



భారతదేశంలో జులై 1 తర్వాత కొత్త న్యాయ చట్టాలు

ఐపీసీ తదితర పాత శిక్షాస్మృతులకు వీడ్కోలు

అయితే కొత్త చట్టాలపై జాతీయ స్థాయిలో విస్తృత చర్చ జరగాలన్న పీయూసీఎల్

ఢిల్లీ :భారతదేశంలో బ్రిటీష్ కాలం నాటి ఐపీసీ శిక్షాస్మృతిని తొలగించి, నూతన క్రిమినల్ చట్టాలను

## నదిలో కొట్టుకుపోయిన యుద్ధ ట్యాంకు.. లడఖ్ లో ఐదుగురు సైనికుల మృతి



రివర్ క్రాసింగ్ ఎక్సర్ సైజ్ చేస్తుండగా ప్రమాదం

నదిలో అకస్మాత్తుగా పెరిగిన నీటి ప్రవాహం

నీటిలో కొట్టుకుపోయిన యుద్ధ ట్యాంకు

ఢిల్లీ : కేంద్రపాలిత ప్రాంతం లడఖ్ లో ఘోరం చోటుచేసుకుంది.

## కేజ్రీవాల్ కు 14 రోజుల జ్యూడీషియల్ రిమాండ్...



ఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టైన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్కు రౌస్ అవెన్యూ కోర్టు 14 రోజుల పాటు జుడీషియల్ రిమాండ్ విధించింది. మూడు రోజుల విచారణ అనంతరం సీబీఐ అధికారులు ఆయనను కోర్టులో ప్రవేశ పెట్టారు. ఈ క్రమంలో కేజ్రీవాల్కు జులై 12 వరకు రిమాండ్ విధించింది.

## విద్యార్థులకు శుభవార్త వినిపించిన చంద్రబాబు ప్రభుత్వం



అమరావతి : విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చేందుకు ఏపీ ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. రాష్ట్ర మానవ వనరుసల అభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి పెట్టారు. తాజాగా నిర్వహించిన సమావేశంలో గత ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటే విద్యార్థులు ఇబ్బందులు పడ్డారనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇకనుంచి వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన వసతి దీవెన, విద్యా దీవెన పథకాల కింద కొన్ని కళాశాల్లో డబ్బు జమవలేదు.

# అమరావతి స్పీడుకు జనం తోడు



అమరావతి: ఎవరి రాకతో.. గళమున పాటల ఏరువాక సాగేనో.. అంటారు సినీ కవి సిరివెన్నెల. అచ్చం అలానే.. నిన్న మొన్నటి వరకు ఎవరూ పట్టించుకోని.. అమరావతి రాజధానికి ఇప్పుడు కళ వస్తోంది. చంద్రబాబు అధి కారంలోకి రాగానే.. అమరావతి పరుగులు పెడుతుందని అందరూ భావిస్తున్నారు.

# ఫిరాయింపుదారులకు పదవులు ఉండవు

- కాంగ్రెస్ బీఫామ్పై గెలిచిన వారికే పదవులు
- ఢిల్లీలో మీడియాతో చిట్చాట్లో సీఎం రేవంత్రెడ్డి వ్యాఖ్య
- వచ్చే నెల తొలివారంలో మంత్రివర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్షుడి నియామకం
- రుణమాఫీ మా తొలి ప్రాధాన్యత.. మూడు, నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు
- హైదరాబాద్ పాతబస్తీ విద్యుత్ నిర్వహణ అదానీ సంస్థకు అప్పగిస్తాం
- రాష్ట్రానికి 7 లక్షల కోట్ల అప్పులున్నాయి.. వడ్డీలు తగ్గించుకునే పనిలో ఉన్నాం
- కొత్త బీసీ కమిషన్ నియామకం తర్వాతే కులగణన చేపడతామని వెల్లడి



న్యూఢిల్లీ: ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్లోకి వస్తున్న వారికి రాష్ట్ర మంత్రి వర్గంలో చాన్స్గానీ, నామినేటెడ్ పదవులుగానీ ఇచ్చే అవకాశం లేదని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి స్పష్టం చేశారు. "రాష్ట్ర మంత్రివర్గంలో, పీసీసీ, నామినేటెడ్ పదవుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకే పదవులు దక్కుతాయి. కొత్తగా వచ్చి చేరిన నేతలకు పదవులు ఉండవు. కేవలం కాంగ్రెస్ నుంచి బీఫామ్లు తీసుకుని గెలిచిన వారికి, కాంగ్రెస్లో ఉన్న వారికే పదవులు వస్తాయి.." అని చెప్పారు. పార్టీ అనుబంధ సంఘాల్లో క్రియాశీలకంగా పనిచేసిన నేతలకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇస్తామన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. హైదరాబాద్ నుంచి రోడ్డుమార్గంలో కొండగట్టుకు వచ్చిన పవన్ కల్యాణ్కు ఆలయ సిబ్బంది

## ఢిల్లీ మంత్రి అతిషిపై పరువు నష్టం కేసు.. విచారణకు స్వీకరించిన కోర్టు

న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా నేత, ఢిల్లీ మంత్రి అతిషిపై శనివారం పరువు నష్టం కేసు నమోదైంది. రౌస్ అవెన్యూ కోర్టులో ఢిల్లీ బీజేపీ మీడియా చీఫ్ ప్రవీణ్ శంకర్ కపూర్ పరువు నష్టం కేసు దాఖలు చేశారు. దీనిని రౌస్ అవెన్యూ కోర్టు విచారణకు స్వీకరించింది. కేసు విచారణను జూలై 23వ తేదీకి లిస్ట్ చేసింది. చిరునామా తప్పుగా ఉన్నందున సమన్లు అందజేయలేదని కోర్టు పేర్కొంది. కోర్టులో ఉన్న ఆమె న్యాయవాదికి ఫిర్యాదు కాపీని అందించారు. ఈ కేసులో మంత్రి అతిషి తరఫున లాయర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. బీజేపీ నేత తరఫున న్యాయవాది శౌమేందు ముఖర్జీ మాట్లాడుతూ.. ఆప్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఎమ్మెల్యేలకు డబ్బులు ఆశ చూపినట్లుగా తప్పుడు ఆరోపణలు చేసి పార్టీ ప్రతిష్టను



వివరాలు 2లో..

# చంద్రబాబును అడ్డంగా ఇరికించిన బీహార్ సీఎం నితీశ్ కుమార్

## : జగన్ చేతికి దొరికిన అస్త్రం..ఇక తగులుకోవడమే తరువాయ్

- పభుత్వం ఏర్పడి ఇంకా నెల రోజులు గడవకముందే నితీశ్ కుమార్ మెలిక
- దేశ రాజకీయాల్లో బీహార్ సీఎం నితీశ్ కుమార్ తుఫాన్
- బీజేపీతో పొత్తు కటీఫ్ అయిన తర్వాత మళ్లీ ప్రత్యేక హెూదా అంశాన్ని తెరపైకి
- ఎన్డీఏ అధికారంలో ఉండాలంటే అందుకు ఏపీలోని టీడీపీ..బీహార్లోని జేడీయూ సహకారం తప్పనిసరి



ఢిల్లీ : ఎన్డీఏ సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న జనతాదల్ యునైటెడ్ పార్టీ కేంద్ర ప్రభుత్వం ఎదుట తమ డిమాండ్లను బయటపెట్టింది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పడి ఇంకా

## టెక్స్ టైల్ ప్రాంతాన్ని ప్రత్యేక జోన్గా అభివృద్ధి చేస్తాం: రేవంత్ రెడ్డి



వరంగల్ జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కైటెక్స్, యంగ్ వన్ సంస్థల ప్రతినిధులతో మాట్లాడిన ముఖ్యమంత్రి

టెక్స్టైల్ కోసం భూములు ఇచ్చిన వారికి ఇందిరమ్మ ఇళ్లు అందించేలా కృషి చేస్తామని హామీ

హైదరాబాద్ : టెక్స్టైల్ పార్క్ ప్రాంతాన్ని తాము ప్రత్యేక జోన్గా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## రేషన్ మాఫియాపై సీఐడీ విచారణ : ఏపీ మంత్రి నాదెండ్ల



కాకినాడ అడ్డాగా గత ప్రభుత్వంలో కొనసాగిన దోపిడీ

పోర్టు నుంచి విదేశాలకు ఎగుమతి చేశారని ఆరోపణ

వేల కోట్లు పోగేసుకున్నారని మండిపడ్డ మంత్రి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో కాకినాడ అడ్డగా రేషన్ మాఫియా విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడిందని పౌరసరఫరాల శాఖ



వివరాలు 2లో..

## వారికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు..

హైదరాబాద్: కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు ప్రాంతాన్ని ప్రత్యేక జోన్గా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అన్నారు. ఇవాళ ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన సీఎం.. గీసుకొండ మండలం శాయంపేటలోని మెగా టెక్స్టైల్ పార్క్ను సందర్శించారు. వన మహోత్సవంలో భాగంగా మెగా టెక్స్టైల్ పార్క్లో మొక్కలు నాటారు. అక్కడ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ను సందర్శించారు. అనంతరం పార్క్ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. టెక్స్టైల్ పార్కుకు భూములిచ్చిన వారికి తొలుత ఇళ్ల స్థలాలు మాత్రమే ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే ప్లాట్లతో పాటు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించే సాధ్యాసాధ్యాలపై పరిశీలించాలని అధికారులను సీఎం అదేశించారు. 1,200కు పైగా ఇళ్లను నిర్మిస్తే గ్రామ పంచాయతీగా డిక్లేర్ చేసే అవకాశం ఉంటుందని చెప్పారు.

## నూతన శిక్షాస్మృతుల అమలు వాయిదా వేయండి

మొదటి పేజి తరువాయి

జులై 1 తర్వాత దేశంలో కొత్త చట్టాలు అమలు కానున్నాయి. ఇప్పటివరకు ఉన్న ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ల స్థానంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్ (బీఎస్ఏ) అమలు కానున్నాయి. అయితే, నూతన క్రిమినల్ చట్టాల అమలును వాయిదా వేయాలని పీయూసీఎల్ (పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్) కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ కు లేఖ రాసింది. కొత్త చట్టాల తీరుతెన్నులు, కొత్త చట్టాల అసవరం, కొత్త చట్టాలు ప్రవేశపెట్టడానికి గల అవకాశాలు తదితర అంశాలపై ముందు జాతీయ స్థాయిలో చర్చ జరగాలని పీయూసీఎల్ తన లేఖలో పేర్కొంది. ఎంతో విస్తృతంగా చర్చించి ఈ చట్టాలను తీసుకువచ్చామని, సభలో చర్చల సందర్భంగా అనేకమంది విపక్ష ఎంపీలను సస్పెండ్ చేశామని న్యాయ శాఖ మంత్రి ఇటీవల చెప్పారని... అయితే, విపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం ఆ చట్టాలపై వివరణాత్మక చర్చ జరగలేదన్న విషయాన్ని ఎత్తిచూపుతోందని పీయూసీఎల్ తన లేఖలో ప్రస్తావించింది. పైగా, క్రిమినల్ న్యాయవాదులు, న్యాయ వ్యవస్థలు, న్యాయాధికారులు, సాధారణ పౌరుల నుంచి అభిప్రాయాలను స్వీకరించలేదన్న విషయం కూడా అర్థమవుతోందని పేర్కొంది.

## నదిలో కొట్టుకుపోయిన యుద్ధ ట్యాంకు.. లడఖ్ లో ఐదుగురు సైనికుల మృతి

మొదటి పేజి తరువాయి

ఎల్ఏసీ వద్ద యుద్ధ ట్యాంకులో శిక్షణ పొందుతున్న ఐదుగురు సైనికులు దుర్మరణం పాలయ్యారు. రివర్ క్రాసింగ్ ఎక్సర్ సైజ్ చేస్తుండగా ఈ ఘోరం జరిగిందని అధికారవర్గాల సమాచారం. మరణించిన వారిలో ఓ జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. సరిహద్దులకు సమీపంలో ఓ నది దాటుతుండగా టీ-72 యుద్ధ ట్యాంకు ప్రమాదానికి గురైందని, అందులో ఉన్న ట్రైనీ సోల్జర్లు, ఓ జేసీవో చనిపోయారని ఆర్మీ వర్గాలు తెలిపాయి. ట్రైనింగ్ లో భాగంగా టీ-72 యుద్ధ ట్యాంకులో ఓ జేసీవో, మరో నలుగురు సైనికులు నది దాటేందుకు ప్రయత్నించారు. అయితే, సడెన్ గా ఎగువ నుంచి వరద రావడంతో నదిలో నీటి ప్రవాహం పెరిగింది. దీంతో ట్యాంకు కొట్టుకుపోయింది. ట్యాంకుతో పాటు అందులోని సోల్జర్లు గల్లంతయ్యారు. సోల్జర్లు బతికిబయటపడే అవకాశంలేదని తెలుస్తోంది. కాగా, ఈ ప్రమాదం జరిగిన ప్రదేశం లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ఏసీ) కు సమీపంలోనే ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

## రసాయన పరిశ్రమలో పేలుడు.. తప్పిన పెను ప్రమాదం

మొదటి పేజి తరువాయి

షాద్నగర్లో జరిగిన అగ్నిప్రమాదంలో ఆరుగురు కార్మికులు మృత్యువాత పడిన ఘటనను మరిచిపోకముందే ఆంధ్రప్రదేశ్లోని శ్రీకాకుళం జిల్లా పైడిభీమవరంలోని రసాయన పరిశ్రమలో పేలుడు సంభవించింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరుగకపోవడతో ప్యాక్టరీ యాజమాన్యం, కార్మికులు ఊపిరి పీల్చుకున్నారు. సరకా ల్యాబొరేటరీస్లో రియాక్టర్ పేలడంతో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. అయితే పరిశ్రమ ప్రాంగణం ఆవరణలో ఉన్న పలు వాహనాలకు మంటలు అంటుకుని దగ్ధయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

## విద్యార్థులకు శుభవార్త వినిపించిన చంద్రబాబు ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర మానవ వనరుసల అభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి పెట్టారు. తాజాగా నిర్వహించిన సమావేశంలో గత ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటే విద్యార్థులు ఇబ్బందులు పడ్డారనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇకనుంచి వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన వసతి దీవెన, విద్యా దీవెన పథకాల కింద కొన్ని కళాశాల్లో డబ్బు జమవలేదు.

సర్టిఫికెట్ల విషయంలో ఇబ్బందులు

అలా జమవకపోవడంవల్ల సర్టిఫికెట్ల విషయంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించారు. విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు ఉన్నప్పటికీ వారికి వెంటనే సర్టిఫికెట్లు అందించాలంటూ నారా లోకేష్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. వైసీపీ ప్రభుత్వం రూ.3480 కోట్ల బకాయిలు పెట్టడంతోపాటు ఫీజు రీయింబర్స్ మెంట్ విధానం తొలగించిందని, దీనివల్ల విద్యార్థులు ఇబ్బంది పడ్డారని మంత్రి వ్యాఖ్యానించారు. జగన్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలవల్ల ఆరు లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్లు కళాశాలల్లోనే ఉండిపోయాయన్నారు.

సమూల ప్రక్షాళన

విద్యాశాఖను సమూలంగా ప్రక్షాళన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గత ప్రభుత్వం పాఠశాలల్లో, కళాశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులను, అధ్యాపకులను సినిమా థియేటర్ల దగ్గర కాపలాగా ఉంచిన విషయం తెలిసిందే. సినిమా థియేటర్లలో ప్రభుత్వం నిర్దేశించిన టికెట్ ధరలకే అమ్మకాలు సాగుతున్నాయా? లేదా? అనే విషయం పరిశీలింపచేయడానికి వీరిని ఉపయోగించారు. దీనిపై టీచర్లు వైఎస్ జగన్ ప్రభుత్వంపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఇదొక్కటే కాకుండా కొన్ని సర్వేలకు, మరికొన్ని ఇతర పనులకు పాఠాలు బోధించే గురువులను ఉపయోగించడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అటువంటివాటినన్నింటినీ చక్కదిద్ది గురువులను కేవలం పాఠాల భోదనకే పరిమితం చేయాలని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తోంది.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ నుంచి రోడ్డుమార్గంలో కొండగట్టుకు వచ్చిన పవన్ కల్యాణ్‌కు ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి కొండగట్టుకు వచ్చిన పవన్ కల్యాణ్‌ను చేసేందుకు స్థానికులు భారీగా ఆలయానికి తరలివచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి రోడ్డుమార్గంలో శనివారం ఉదయం ఆయన కొండగట్టుకు బయల్దేరారు. ఈ సందర్భంగా ఆయనకు దారి పొడవునా అభిమానులు ఘనస్వాగతం పలుకుతున్నారు. ముందుగా హైదరాబాద్ శివారులోని తుర్కపల్లిలో పవన్ కల్యాణ్‌ను చూసేందుకు భారీగా తరలివచ్చారు. తుర్కపల్లి నుంచి బయల్దేరిన తర్వాత సిద్దిపేట జిల్లా ములుగు మండలం వంటిమామిడి వద్ద కూడా జనసేన అధినేతకు ఘన స్వాగతం లభించింది. అక్కడ పవన్ కల్యాణ్‌ను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అభిమానులు అందించిన వీరఖడ్గంతో ఆయన ఫొటోలకు పోజులిచ్చారు. అనంతరం అభిమానులకు అభివాదం చేసుకుంటూ కొండగట్టుకు బయల్దేరి వచ్చారు. ఏపీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించడంతో పవన్ కల్యాణ్ వారాహి అమ్మవారి దీక్షను చేపట్టారు. 11 రోజుల పాటు నిష్టతో ఈ దీక్షను పాటించనున్నారు. ఈ క్రమంలోనే తమ ఇలవేల్పు అయిన కొండగట్టు ఆంజనేయ స్వామిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, గత ఏడాది ఎన్నికలకు ముందు ప్రచారం మొదలుపెట్టిన పవన్ కల్యాణ్.. తన వారాహి ప్రచార రథానికి కొండగట్టులోనే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వారాహి విజయయాత్రను నిర్వహించారు.

## ఢిల్లీ మంత్రి అతిషిపై పరువు నష్టం కేసు.. విచారణకు స్వీకరించిన కోర్టు

మొదటి పేజి తరువాయి

దీనిని రౌస్ అవెన్యూ కోర్టు విచారణకు స్వీకరించింది. కేసు విచారణను జూలై 23వ తేదీకి లిస్ట్ చేసింది. చిరునామా తప్పుగా ఉన్నందున సమన్లు అందజేయలేదని కోర్టు పేర్కొంది. కోర్టులో ఉన్న ఆమె న్యాయవాదికి ఫిర్యాదు కాపీని అందించారు. ఈ కేసులో మంత్రి అతిషి తరపున లాయర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. బీజేపీ నేత తరపున న్యాయవాది శౌమేందు ముఖర్జీ మాట్లాడుతూ.. ఆప్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఎమ్మెల్యేలకు డబ్బులు ఆశ చూపినట్లుగా తప్పుడు ఆరోపణలు చేసి పార్టీ ప్రతిష్టను దిగజార్చారని ఆరోపించారు. ఆప్ చేసిన ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని ప్రవీణ్ శంకర్ కపూర్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో సీఎం కేజ్రీవాల్ అరెస్ట్ అనంతరం.. ఓ సమావేశంలో మంత్రి అతిషి మాట్లాడుతూ.. బీజేపీ ఒక్కొక్క ఎమ్మెల్యేకు రూ.25కోట్ల ఆఫర్ చేస్తూ.. నేతలను కొనేందుకు ప్రంయత్నిస్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వాన్ని పడగొట్టాలనే ప్రయత్నం చేస్తుందని.. ఏడుగురు ఎమ్మెల్యేలను కొనేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు. ఆప్ చేసిన ఆరోపణలను బీజేపీ కొట్టిపడేసింది. ఆ తర్వాత కూడా అతిషి మళ్లీ ఆరోపణలు చేశారు. తన సన్నిహితుల ద్వారా బీజేపీ తనను సంప్రదించిందని.. తనను బీజేపీలో చేరాలని కోరారని చెప్పారు. పార్టీ మారితేనే తన రాజకీయ జీవితం నిలబడుతుందని అన్నారని.. పార్టీ మారకపోతే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనను ఒక నెలలోగా అరెస్టు చేస్తుందని బెదించారని ఆరోపించారు. ఈ కేసులో బీజేపీ పరువు నష్టం కింద నోటీసులు పంపింది. బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది.

# ఫిరాయింపుదారులకు పదవులు ఉండవు

మొదటి పేజి తరువాయి



"రాష్ట్ర మంత్రివర్గంలో, పీసీసీ, నామినేటెడ్ పదవుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకే పదవులు దక్కుతాయి. కొత్తగా వచ్చి చేరిన నేతలకు పదవులు ఉండవు. కేవలం కాంగ్రెస్ నుంచి బీఫామ్‌లు తీసుకుని గెలిచిన వారికి, కాంగ్రెస్‌లో ఉన్న వారికే పదవులు వస్తాయి.." అని చెప్పారు. పార్టీ అనుబంధ సంఘాల్లో క్రియాశీలకంగా పనిచేసిన నేతలకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇస్తామన్నారు. రేవంత్ గురువారం ఢిల్లీలోని తన నివాసంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు.

వచ్చే నెల తొలివారంలో నియామకాలు

కేబినెట్ విస్తరణ, పీసీసీ పదవుల విషయంలో అధిష్టానంతో చర్చ జరిగిందని.. అయితే ఎవరెవరికి ఇవ్వాలన్న దానిపై ఏ నిర్ణయం జరగలేదని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం ఎప్పుడూ ఉంటుందని.. పదవులు పొందేవారిలో మహిళలు, పురుషులు, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ, ఈడబ్ల్యూఎస్ ఇలా ఎవరైనా ఉండవచ్చని చెప్పారు. జూలై మొదటి వారంలో మంత్రి వర్గ విస్తరణతోపాటు పీసీసీ అధ్యక్షుడి నియామకం పూర్తవుతాయని వెల్లడించారు.

రుణమాఫీకే మొదటి ప్రాధాన్యత

తమ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత రైతు రుణమాఫీ అని రేవంత్‌రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించి మూడు, నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల చేస్తామన్నారు. రైతు భరోసాను అసెంబ్లీ సమావేశాల తర్వాత ఇస్తామన్నారు. ఒక కుటుంబానికి రూ.2లక్షల వరకు మాత్రమే పంట రుణమాఫీ ఉంటుందని.. కుటుంబాలను గుర్తించడానికి రేషన్‌కార్డును ప్రామాణికంగా తీసుకుంటామని వివరించారు. కుటుంబంలోని వారు మూడు, నాలుగు లోన్లు తీసుకుని ఉన్నా.. అందరికీ కలిపి గరిష్టంగా రూ.2లక్షలు మాత్రమే మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. గతంలో డబ్బున్నవారికి, ఫామ్‌హౌజ్‌లకు కూడా పథకాల సొమ్ము ఇచ్చారని.. నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందాలన్నదే తమ ప్రభుత్వం లక్ష్యమని చెప్పారు. భవిష్యత్తులో తప్పు జరగవద్దనే రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ వేశామన్నారు.

రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల అప్పు

రాష్ట్ర ప్రభుత్వానికి బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పులే రూ.7లక్షల కోట్ల మేర ఉన్నాయని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇతరత్రా మరో లక్ష కోట్లు అప్పులు ఉంటాయని చెప్పారు. ప్రతి నెలా రూ.7వేల కోట్లు అప్పులు కడుతున్నామన్నారు. కొత్త లోన్ల కోసం ప్రయత్నిస్తూ, వడ్డీలు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. ఆగస్టు చివరి నాటికి బీసీ కమిషన్ కాల పరిమితి పూర్తవుతుందని.. కొత్త కమిషన్ నియామకం తర్వాతే రాష్ట్రంలో కులగణన చేపడతామని రేవంత్ తెలిపారు.

ఆర్టీసీ లాభాల్లోకి వస్తుంది

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆర్టీసీలో ఆక్యుపెన్సీ 80శాతానికి పెరిగిందని రేవంత్ చెప్పారు. ప్రతి నెలా ఆర్టీసీకి రూ.350కోట్లు చెల్లిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఆర్టీసీ లాభాల్లోకి వస్తుందన్నారు.

జిల్లాలపై కమిషన్ వేసి నిర్ణయం

రాష్ట్రంలో జిల్లాలను కుదిస్తామనిగానీ, పెంచుతామనిగానీ తాము చెప్పలేదని రేవంత్ తెలిపారు. నియోజకవర్గాల డీలిమిటేషన్‌కు ఎలా కమిషన్ వేస్తారో.. అలా జిల్లాలపై ఒక కమిషన్ వేస్తామని చెప్పారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి, అందరి అభిప్రాయాల మేరకే నిర్ణయాలు తీసుకుంటామని వివరించారు. గత ప్రభుత్వం రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటులో నిబంధనలు పాటించలేదని విమర్శించారు.

పాతబస్తీలో విద్యుత్ నిర్వహణ అదానీ సంస్థకు..

హైదరాబాద్ పాతబస్తీలో సరఫరా చేసిన విద్యుత్‌లో కేవలం 60శాతమే బిల్లులు వస్తున్నాయని రేవంత్ చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు పైలట్ ప్రాజెక్టు కింద పాతబస్తీ విద్యుత్ నిర్వహణ బాధ్యతను అదానీ సంస్థకు అప్పగించాలని నిర్ణయించామని తెలిపారు. ప్రధాని మోదీలా తాము ప్రభుత్వ రంగ సంస్థలను పల్లీబటానీల్లా ప్రైవేటుకు బదలాయించబోమని చెప్పారు. అదానీ వ్యాపారమేదీ చేయవద్దని రాహుల్ గాంధీ ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇప్పుడు తాము హైదరాబాద్‌లో అదానీ సంస్థకు ఆస్తులు రాసివ్వడం లేదని.. వారితో పెట్టుబడి మాత్రమే పెట్టిస్తున్నామని చెప్పారు. రాష్ట్రానికి ఏది లాభమైతే అదే చేస్తామని.. గదుల్లో కూర్చుని, ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోబోమని పేర్కొన్నారు.

# చంద్రబాబును అడ్డంగా ఇరికించిన బీహార్ సీఎం నితీశ్ కుమార్

మొదటి పేజి తరువాయి



కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పడి ఇంకా నెల రోజులు గడవకముందే నితీశ్ కుమార్ మెలిక పెట్టారు. శనివారం జాతీయ కార్యవర్గ సమావేశంలో జేడీయూ ఈ నిర్ణయం తీసుకుంది. బిహార్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు పార్టీ సమావేశంలో తీర్మానం చేసింది. ఇందులో బిహార్‌కు ప్రత్యేక హోదా లేదా ఆర్థిక ప్యాకేజీని ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తీసుకొచ్చిన తీర్మానాన్ని పార్టీ ఆమోదించింది. కేంద్రంలో మూడోసారి మోడీ ప్రభుత్వం ఏర్పడటంలో నితీశ్ కుమార్, చంద్రబాబు నాయుడు అత్యంత కీలకం అన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు నితీశ్ కుమార్ ప్రత్యేక హోదా అంశాన్ని తెరపైకి తీసుకురావడంతో ఏపీలో సీఎం చంద్రబాబు నాయుడు ఏం చేయబోతున్నారు అనేది చర్చనీయాంశంగా మారింది.

తుఫాన్ రేపిన నితీశ్ కుమార్

దేశ రాజకీయాల్లో బీహార్ సీఎం నితీశ్ కుమార్ తుఫాన్ రేపారు. బీహార్‌కు ప్రత్యేక హోదా లేదా ఆర్థిక ప్యాకేజీని ఇవ్వాలంటూ తీర్మాణం చేశారు. ఈ నిర్ణయం ఇప్పుడు దేశ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఎన్డీయేలోని ప్రధాన పార్టీ అయిన జేడీయూ ఈ మెలిక పెట్టడంతో మరో ప్రధాన పార్టీ అయిన తెలుగుదేశం పార్టీకి సంకటంగా మారింది. సీఎం చంద్రబాబు నాయుడు సైతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలని డిమాండ్ చేస్తూనే వచ్చారు. 2014లో ప్రత్యేక హోదా కోసం పోరాటం సైతం చేశారు. అయితే నాడు ఎన్డీఏ ప్రభుత్వానికి సంపూర్ణ మెజారిటీ ఉన్న నేపథ్యంలో చంద్రబాబు నాయుడు పప్పులు ఉడకలేదు. ప్రత్యేక ప్యాకేజీకి అంగీకారం తెలిపారు. అంతేకాదు ప్రత్యేక హోదా అనేది సంజీవనియా అంటూ కూడా ప్రశ్నించారు. బీజేపీతో పొత్తు కటీఫ్ అయిన తర్వాత మళ్లీ ప్రత్యేక హోదా అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేశారు. ఇకపోతే 2019 ఎన్నికలకు ముందు వైసీపీ అధినేత వైఎస్ జగన్ సైతం ప్రత్యేక హోదా కోసం పెద్ద ఎత్తున పోరాటం చేశారు. దీక్షలు చేశారు. 25 ఎంపీలను ఇవ్వండి కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదాతోపాటు విభజన హామీలను నెరవేరుస్తాం అంటూ ప్రచారం చేశారు. వైసీపీ ఎంపీలను భారీగా గెలిపించారు ఏపీ ప్రజలు. కానీ కేంద్రంలోని ఎన్డీఏకు సంపూర్ణ మెజారిటీ ఉండటంతో కేంద్రంపై ఒత్తిడి పెట్టలేనటువంటి పరిస్థితి వైసీపీది. ఇలా కొన్ని రాజకీయ సమీకరణాల దృష్ట్యా ప్రత్యేకహోదా అంశాన్ని చాలా మంది నేతలు పక్కనపెట్టేశారు. అయితే తాజాగా వచ్చిన ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి అధికారం చేపట్టాలంటే ఏపీ నుంచి పార్లమెంటుకు ఎంపికైన అభ్యర్థుల మద్దతు తప్పనిసరి.

ముందు నుయ్యి వెనుక గొయ్యి

ఎన్డీఏ అధికారంలో ఉండాలంటే అందుకు ఏపీలోని టీడీపీ..బీహార్‌లోని జేడీయూ సహకారం తప్పనిసరి. బీజేపీ అవసరాన్ని అవకాశవాదంగా తీసుకున్న బీహార్ సీఎం నితీశ్ కుమార్ ప్రత్యేక హోదా అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారు. ఈ నిర్ణయం చంద్రబాబు నాయుడు పాలిట శాపంగా మారనుంది. ప్రత్యేక హోదా సాధించే సమయం వచ్చిందని.... దాన్ని బీహార్ సీఎం వినియోగించుకుంటున్నప్పుడు చంద్రబాబు నాయుడు ఎందుకు అవకాశవాదంగా మలుచుకోకూడదనే విమర్శలు వెల్లువెత్తే అవకాశం ఉంది. ఒకవేళ ప్రత్యేక హోదా అంశంపై చంద్రబాబు నాయుడు పెదవి విప్పకపోతే విపక్షాలకు ఒక ఆయుధం దొరికినట్లే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలా ప్రత్యేక హోదా విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న చందంగా మారింది.

జగన్‌కు ఒక అస్త్రం ఇచ్చినట్లే

ఏపీలో ఏ అంశాన్ని తీసుకుని ప్రజల్లోకి వెళ్లాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ కాచుకు కూర్చున్నారు. ఏదైనా సాకు దొరికితే విజృంభించాలనే భావనలో ఉన్నారు. ఇప్పటికే ప్రతిపక్ష హోదా అంశంపై పోరాటం చేయాలని రెడీ అయ్యారు. అయితే అది ఒక పార్టీకి మాత్రమే పరిమితం అయ్యింది. అందులోనూ ఆ అంశాన్ని కేవలం రాజకీయ కక్ష సాధింపు వరకే పరిమితం. ప్రజల నుంచి ఎంతమాత్రం మద్దతు కూడగడతారో అనేది సందేహమే. అదే ప్రత్యేక హోదా అంశాన్ని తీసుకుని ప్రజల్లోకి వెళ్తే దానికి ప్రజల నుంచి విపరీతమైన మద్దతు లభించే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే ప్రత్యేక హోదా అంశం ప్రజల సెంటిమెంట్.. రాష్ట్ర భవిష్యత్‌కు సంబంధించినది. రాష్టఅభివృద్ధితో ముడిపడి ఉన్నది. ఈ క్రమంలో ప్రత్యేక హోదా కోసం వైఎస్ జగన్ ప్రజల్లోకి వెళ్తే మాత్రం సక్సెస్ అయ్యే ఛాన్స్ లేకపోలేదు అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మరి వైఎస్ జగన్‌కు ఈ అవకాశం ఇవ్వకూడదు అంటే చంద్రబాబు నాయుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అనేది ఆసక్తికరంగా మారింది. కేంద్రంలోని బీజేపీ అవసరాన్ని అవకాశంగా మలచుకుని ప్రత్యేక హోదా అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి కేంద్రంపై ఒత్తిడి పెంచి సాధిస్తే మాత్రం ఏపీ రాజకీయాల్లో చరిత్రలో నిలిచిపోతారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. మరి ఇందుకు కేంద్రంలోని ఎన్డీఏ ఎంతమాత్రం సహకరిస్తుంది అనేది వేచి చూడాలి.

## వారికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు..

మొదటి పేజి తరువాయి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన సీఎం.. గీసుకొండ మండలం శాయంపేటలోని మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను సందర్శించారు. వన మహోత్సవంలో భాగంగా మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో మొక్కలు నాటారు. అక్కడ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. అనంతరం పార్క్ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. టెక్స్‌టైల్ పార్కుకు భూములిచ్చిన వారికి తొలుత ఇళ్ల స్థలాలు మాత్రమే ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే ప్లాట్లతో పాటు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించే సాధ్యాసాధ్యాలపై పరిశీలించాలని అధికారులను సీఎం అదేశించారు. 1,200కు పైగా ఇళ్లను నిర్మిస్తే గ్రామ పంచాయతీగా డిక్లేర్ చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. టెక్స్‌టైల్ పార్కు సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. కైటెక్స్, యంగ్ వన్ సంస్థ ప్రతినిధులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. మెగా టెక్స్‌టైల్ పార్కుకు సమీపంలో వరద నీటిని స్టోర్ చేసేలా పది ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో చెరువును ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. టెక్స్‌టైల్ పార్కుకు సమీపంలో వచ్చే వరద నీటిని ఈ చెరువులోకి మళ్లించి వాటిని స్టోర్ చేయాలని సూచించారు. ఈ చెరువును స్థానికంగా ఉండే ఇతర చెరువులతో లింక్ చేయడం ద్వారా వరద నీటికి పరిష్కారంతో పాటు టెక్స్‌టైల్ పార్క్‌కు అవసరమైన నీటి లభ్యతను సాధించే అవకాశం ఉంటుందని చెప్పారు.

మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

హనుమకొండలో మహిళా శక్తి క్యాంటీన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంటీన్ సిబ్బందిని ఆయన పలకరించారు. ఈ టూర్‌లో భాగంగా ఎంజీఎం ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించనున్నారు. ఆ తర్వాత గ్రేటర్ వరంగల్ పరిధిలో అభివృద్ధి పనులపై సమీక్షిస్తారు. నగరంలో భూగర్భ డ్రైనేజీ, మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణ, స్మార్ట్ సిటీ పథకం తదితర పనులపై సమీక్షిస్తారు. హంటర్ రోడ్‌లో నిర్మించిన మెడికవర్ ఆస్పత్రిని ప్రారంభించి సాయంత్రం హైదరాబాద్ బయలుదేరి వెళ్తారు.

నేడు నిజామాబాద్‌కు ముఖ్యమంత్రి

సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం నిజామాబాద్ జిల్లాకు వెళ్లనున్నారు. ఇవాళ గుండెపోటుతో మృతిచెందిన సీనియర్ నేత డి.శ్రీనివాస్ అంత్యక్రియలు రేపు నిజామాబాద్‌లో జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం నిజామాబాద్ వెళ్లనున్నారు. కాగా డీఎస్ అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని రేవంత్‌రెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించారు.

## రేషన్ మాఫియాపై సీఐడీ విచారణ : ఏపీ మంత్రి నాదెండ్ల

మొదటి పేజి తరువాయి



కాకినాడ అడ్డగా రేషన్ మాఫియా విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడిందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యం విదేశాలకు ఎగుమతి చేసి వేల కోట్లు ఆర్జించారని మండిపడ్డారు. పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి రెండో రోజు శనివారం కూడా సమీక్ష జరిపారు. గత ప్రభుత్వ హయాంలో దోపిడీకి కొంతమంది అధికారులు కూడా సహకరించారని విమర్శించారు. రేషన్ అక్రమాలపై సీఐడీ విచారణ కోరతామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. కాకినాడలో 7615 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్ చేసినట్లు చెప్పారు. కాకినాడ పోర్టు నుంచి ఇతర దేశాలకు రేషన్ సరకులు వెళ్తున్నాయని చెప్పారు. మంత్రి పర్యటన ఉందని తెలిసి 4 రోజులుగా అక్రమ బియ్యం తరలించారని చెప్పారు. అంతకుముందు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో పౌరసరఫరాల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష జరిపి, గత వైసీపీ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. 'పౌరసరఫరాల కార్పొరేషన్ ద్వారా గత ప్రభుత్వం రూ.36,300 కోట్లు అప్పు చేసింది. రైతులకు రూ.1,600 కోట్ల బకాయిలు చెల్లించకుండా వెళ్లిపోయింది. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై త్వరలోనే విధానపరమైన నిర్ణయం తీసుకుంటాం. కౌలు రైతులకు మేలు చేస్తాం' అని మంత్రి నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు.

## టెక్స్ టైల్ ప్రాంతాన్ని ప్రత్యేక జోన్‌గా అభివృద్ధి చేస్తాం: రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ప్రత్యేక జోన్‌గా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి శనివారం వరంగల్ జిల్లాలో పర్యటించారు. గీసుకొండ మండలం శాయంపేటకు వచ్చిన సీఎం... వనమహోత్సవంలో భాగంగా మెగా టెక్స్‌టైల్ పార్కులో మొక్కలు నాటారు. అనంతరం కైటెక్స్, యంగ్‌వన్ సంస్థల ప్రతినిధులతో మాట్లాడారు. టెక్స్‌టైల్ పార్క్ ప్రాంతాన్ని ప్రత్యేక జోన్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. టెక్స్‌టైల్ కోసం భూములు ఇచ్చినవారికి ఇందిరమ్మ ఇళ్లు అందించేలా కృషి చేస్తామన్నారు. టెక్స్‌టైల్ పార్క్ సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## అమరావతి స్పీడుకు జనం తోడు

మొదటి పేజి తరువాయి



అచ్చం అలానే.. నిన్న మొన్నటి వరకు ఎవరూ పట్టించుకోని.. అమరావతి రాజధానికి ఇప్పుడు కళ వస్తోంది. చంద్రబాబు అధి కారంలోకి రాగానే.. అమరావతి పరుగులు పెడుతుందని అందరూ భావిస్తున్నారు. వచ్చీ రావడంతోనే.. అడుగు పెట్టీపెట్టడంతోనే.. చంద్రబాబు అమరావతిలో పర్యటించారు. ఇక్కడ నిర్మాణాలను పరిశీలిం చారు. రాజధానిని పరుగులు పెట్టించాలని నిర్ణయించారు. అంతే! ఇప్పుడు అమరావతి కేక పెడుతోంది. విరాళాల రూపంలో నిధులు సమకూరుతున్నాయి. రెండు రోజుల కిందట.. కుప్పం మహిళలు 4.5 కోట్ల రూపాయలను చంద్రబాబుకు ఇచ్చారు. తర్వాత.. ఓ విద్యార్థిని తను దాచుకున్న సొమ్ములో నుంచి రూ.5 లక్షలు విరాళంగా అందించింది. మరో మహిళ తన పసుపు-కుంకం కింద వచ్చిన భూమిని అమ్మేసి 10 లక్షల రూపాయలు ఇచ్చింది. ఇలా.. అమరావతి పరుగులు పెట్టేందుకు కావాల్సిన చోదక శక్తి.. విరాళ రూపంలో ఉప్పొంగడం గమనార్హం. తాజాగా.. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి ఈనాడు గ్రూపు సంస్థలు రూ.10 కోట్ల విరాళం ప్రకటించాయి. ఈ మేరకు ఈనాడు గ్రూపు సంస్థల అధిపతి రామోజీ రావు కుమారుడు ఈనాడు ఎండీ కిరణ్ దీనికి సంబంధిం చిన చెక్కును ఏపీ సీఎం చంద్రబాబుకు అందించారు. అమరావతి అభివృద్ధి కావాలని.. అమరావతి ద్వారా రాష్ట్ర ఖ్యాతి ఇనుమడించాలని.. తన తండ్రి రామోజీరావు భావించినట్టు తెలిపారు. తాజాగా విజయవాడ శివారు.. కానూరులో నిర్వహించిన రామోజీ సంస్మరణ సభలో కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ.. తన తండ్రి ఆశయాలను, విలువలను కాపాడుతానన్నారు. అమరా వతి రాజధాని నిర్మాణానికి తమ వంతుగా రూ.10 కోట్ల విరాళం ప్రకటిస్తున్నట్టు కిరణ్ చెప్పారు. ఈ మేరకు ఆయన సభలోనే సీఎం చంద్రబాబుకు ఈ సొమ్ముకు సంబంధించిన చెక్కును అందించారు. రాష్ట్రంలో నూ.. దేశంలోనూ.. రామోజీరావుకు నివాళు లర్పిస్తున్న విషయం.. తెలిసి తాము గర్వపడుతున్నా మన్నా రు. భవిష్యత్తులో తెలుగు రాష్ట్రాల ప్రజలకు తాము అండగా ఉంటామన్నారు. రామోజీ రావు అమరావతి పూర్తికావాలని కలలు కనేవారని చెప్పారు. మొత్తంగా చంద్రబాబు రాకతో.. అమరావతి కేక పుట్టిస్తుండడం గమనార్హం.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్



మెట్టుపల్లి /జూన్ 29 (గౌతమ్ న్యూస్): శనివారం రోజున మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పలు వార్డులలో పారిశుద్ధ్య పనులను మరియు పొడి వనరుల సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు పడుతున్నందున మురికి కాలువలు ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని వార్డులలో చెత్త లేకుండా చూడాలని ఎక్కడైనా వర్షం నీరు ఆగినచో ఆయిల్ బాల్స్ వేయాలని సిబ్బందికి ఆదేశించారు సీజనల్ వ్యాధులు ప్రబలించకుండా ప్రజలు ఇండ్లలోఉన్న కూలర్స్ , కుండీలలో, డ్రమ్ములలో, పాత టైర్లలో నిల్వ ఉన్న నీరును ఎప్పటికప్పుడు తొలగించాలని ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపినారు ఆటోల ద్వారా వచ్చే పొడి చెత్తను పొడి వనరుల సేకరణ కేంద్రంలో ప్రతిరోజు ఇవ్వాలని ఆదేశించినారు విధులలో ఎవరైనా నిర్లక్ష్యం చేసినచో కఠిన చర్యలు తప్పవని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ ముజీబ్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు



## మా సమస్యలను తీర్చండి...

### కమిషనర్ నీ కోరిన మోమిన్ పూర కాలనీవాసులు...



మెట్టుపల్లి /జూన్ 29 (గౌతమ్ న్యూస్): పట్టణంలోని మోమీన్ పురా ఏరియా లో ఉన్న ప్రజలు 15సంవత్సరం నుండి నివాసం ఉంటునము అని ఇప్పటివరకు డ్రైనేజీ. సిసి రోడ్లు లేవు అని ఇండ్ల ముందు మురికి నీళ్లు నిలువ ఉంటుందని. దానివల్ల మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులకు బారిన పడతాము ఇప్పటికైనా మా సమస్యలను పూర్తి చేయాలని మోమిన్ పుర ఏరియా ప్రజలు కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో. తోఫిక్.. శ్రీకాంత్.. లలిత.. నీలిమ.. రాధా..రాజ్యలక్ష్మి. రహీమా.. ఇర్ఫానా..రిహన.. తదితరులు పాల్గొన్నారు..

## మాజీ మంత్రి డి శ్రీనివాస్ మరణం పై సంతాపం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క






మెట్టుపల్లి /జూన్ 29 (గౌతమ్ న్యూస్): మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ మృతి పట్ల కోరుట్ల మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కొమిరెడ్డి జ్యోతక్క, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్ లు ఒక ప్రకటనలో తమ సంతాపం తెలిపారు. శనివారం హైదరాబాదు నుండి మెట్పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా కొనసాగిన ధర్మపురి శ్రీనివాస్.. పలు సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషించారని, అలాగే ఎంపీగా, పిసిసి అధ్యక్షుడిగా పనిచేశారని తెలిపారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ మంత్రి డి శ్రీనివాస్ శనివారం తెల్లవారుజామున మృతి చెందగా హైదరాబాదులో ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ కొమిరెడ్డి విజయ్ ఆజాద్

## నర్సంపేటలో ప్రకృతిఎంట్రప్రెన్యూర్స్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన బ్రాంచ్ ను ప్రారంభించిన రాణా ప్రతాప్ రెడ్డి





నర్సంపేట/జూన్ 29 (గౌతమ్ న్యూస్): నర్సంపేట పట్టణం లో మహబూబాబాద్ రోడ్ పెట్రోల్ పంప్ ప్రక్కన ఏర్పాటు చేసిన ప్రకృతి ఎంట్రప్రెన్యూర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వరంగల్ జిల్లా నూతన బ్రాంచ్ ను ప్రారంభించిన వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు డా౹౹ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహ రాములు , జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ , మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు ఖానాపురం మండల అధ్యక్షులు ఆబోత్ రాజు యాదవ్ , పట్టణ కౌన్సిలర్స్ మినుముల రాజు , జుర్రు రాజు యాదవ్ , లూనావత్ కవిత - వీరన్న బోడ గోళ్య నాయక్ నర్సంపేట పట్టణ అధ్యక్షులు అచ్చ దయాకర్ , సీనియర్ నాయకులు, పార్టీ ముఖ్యులు మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు....



# రుణమాఫీ పై స్పష్టత ఇవ్వాలి!!

### రైతు భరోసా పై రాద్ధాంతం వద్దు!!
### కౌలు రైతు ల విధానాలు ప్రకటించాలి!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో/జూన్ 29 (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో 2023 డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రైతులకు మహిళలకు, నిరుద్యోగులకు, ఊహించని శుభవార్తలు, హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చింది, ఈ రాష్ట్రాన్ని గత టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా 2014 ఎన్నికలలో ప్రభంజనాలు సృష్టించి అధికారం దక్కించుకొని తిరిగి 2019 ఎన్నికల్లో కూడా రెండోసారి టిఆర్ఎస్




పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చింది చివరకు తొమ్మిది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనకు ప్రజలు చరమగీతం పాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారు, టిఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించి అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం ఆర్టీసీ బస్సులో ఉచితంగా మహిళలకు ప్రయాణం, ప్రతి మహిళకు నెలకు ?2,500 రూపాయల నగదు జమ, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ తో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును తో పాటు పది లక్షల రూపాయలు ఆరోగ్యశ్రీ పథకం రైతు భరోసా ఎకరాకు 7500 చొప్పున చెల్లిస్తామని రెండు లక్షల రూపాయల రుణమాఫీని ఏకకాలంలో మాఫీ చేస్తామని అంతేకాక 2024 డిసెంబర్ లో నిరుద్యోగులకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు దేశ ప్రియతమ యువ నాయకులు రాహుల్ గాంధీతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఎన్నికల ప్రచారంలో బహటంగా విస్తృతంగా ప్రచార నిర్వహించి ప్రజలను చైతన్యం చేయడంలో సక్సెస్ అయ్యారు, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని హామీలు సాధ్యాసాధ్యాలలో పరిశీలించకపోయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తమ వైపు తిప్పుకోవడంలో విజయం సాధించింది అని చెప్పవచ్చుకానీ ప్రభుత్వం ఏర్పాటయి ఏడు నెలల సమయం గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు కేవలం మహిళలకు ఆర్టీసీ బస్సులో



ఉచిత ప్రయాణం 200 యూనిట్ల విద్యుత్తు పథకాలు అమలవుతున్న సంగతి అందరికీ తెలిసినప్పటికీ ముఖ్యమైన పథకాలు రాష్ట్రంలో ఎక్కువ శాతం మొగ్గు చూపే రైతు భరోసా పథకానికి రైతులు వెయ్యి



కండ్లతో ఎదురుచూస్తున్నారు, ఆగస్టు 15వ తారీకు లోపు 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని చెబుతున్న ప్రభుత్వం అందులో నెలకొన్న అనేక అనుమానాలను నివృత్తి చేయడంలో ప్రభుత్వం ఆలస్యం చేయడం వల్ల రాష్ట్ర రైతాంగంలో గద్దర్గోల పరిస్థితి నెలకొన్నది రుణమాఫీ పై స్పష్టమైన ఆదేశాలను విధి విధానాలను మరో మూడు నాలుగు రోజుల్లో ప్రభుత్వం ప్రకటిస్తున్నట్లు చెప్పినప్పటికీ రాష్ట్రంలో రైతాంగం మాత్రం రుణమాఫీ పైన అనుమానాలు పెట్టుకున్నారు, అంతేకాక రైతు భరోసా విషయానికొస్తే ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలల సమయం అవుతున్నప్పటికీ రాష్ట్ర రైతాంగం పెట్టుబడి కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఇప్పటివరకు రైతు భరోసా పైన ఎలాంటి స్పష్టత విధి విధానాలను రూపొందించకపోవడం పట్ల రైతులు నిరుత్సాహానికి గురవుతున్నారు, ఎకరాకు 7500 చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం రైతు భరోసాలో అనేక మార్పులు చేర్పులు చేస్తూ కొర్రీలు పెట్టడానికి ప్రయత్నిస్తోంది రైతులు విమర్శిస్తున్నారు, ప్రతి రైతుకు ఐదు లేదా పది ఎకరాల వరకు భూమి కలిగిన ప్రతి రైతుకు రైతు పరస్వనిధులు విదల చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు, రైతు పరశు గురించి ఇప్పటివరకు ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసినప్పటికీ జూలై 15లో రైతు పరసపైన స్పష్టతను విధి విధానాలను ప్రకటించే అవకాశాలు ఉన్నాయి, అంతే కాక ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయల నగదు జమ చేసే కార్యక్రమం కూడా ప్రభుత్వం చేపట్టాలని అందులో కూడా ప్రభుత్వం కొత్త కొత్త పాలసీలను విధివిధానాలను కండిషన్లను కోరీల పేరుతో నా కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం మీనా వేషాలు లెక్కించడం మంచిది కాదని ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలలో కాలయాపన చేయకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారుని గుర్తించాలని ప్రతి ఒక్కరికి పథకాలు అమల ఏవిధంగా కృషి చేయాలని పలువురు కోరుతున్నారు, కేవలం ధనవంతులు ప్రభుత్వ ఉత్తర్వులు భూస్వాములకు తప్ప ఐదు నుంచి



పది ఎకరాల భూమి కలిగిన ప్రతి రైతుకు ప్రతి మహిళకు ప్రభుత్వ పథకాలు దరి చేరాలని పలువు కోరుతున్నాను, ప్రభుత్వం సంక్షేమ పథకాలలో కోత విధిస్తే సహించేదే లేదని రాష్ట్రం అంతట కూడా వ్యతిరేక పవనాలు మీస్తాయని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు, పార్టీలో నెలకొన్న గందరగోళాని వెంటనే ప్రభుత్వం అనుమానాలను తొలగించాలని కోరుతున్నారు, రైతు పరస నిధులతో పాటు కౌలు రైతుల సంగతి కూడా స్పష్టంగా ఇప్పటివరకు ప్రభుత్వం తెలియజేయలేదని వెంటనే కౌలు రైతులకు సంబంధించి ఇది విత్తనాలను ప్రకటించాలని రైతులు కోరుతున్నారు,

# హైదరాబాదులో ఆత్మగౌరవ భవనాలు ఏమైనట్టు!!

### సమగ్ర కుటుంబ సర్వే వివరాలు బయటపెట్టాలి!!
### గత ప్రభుత్వంలో కుల రాజకీయాలు!!



నాగర్ కర్నూల్, వనపర్తి బ్యూరో/జూన్ 29 (గౌతమ్ న్యూస్): గత తెలంగాణ రాష్ట్ర సమితి ఈ రాష్ట్రంలో 9 సంవత్సరాల పరిపాలనలో కులాల పేరుతో నా మతాల పేరుతో నా కాలయాపన చేస్తూ కుల రాజకీయాలను ప్రోత్సహిస్తూ అధికార పగ్గాలు చేపట్టింది, 2018 సంవత్సరంలో హైదరాబాద్ జంట నగరాలలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలను రాష్ట్రంలోని 43 కులాలకు భవనాల నిర్మాణం కోసం స్థలాలను కూడా కేటాయించి గత ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసింది, ప్రతి కులానికి ఒక



తాయిలం ప్రకటించి ప్రతి కులానికి ఒక ఆత్మగౌరవ భవనాన్ని హైదరాబాద్ నగరంలో నిర్మించి ఇస్తామని అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు హైదరాబాదులోని వివిధ ప్రాంతాలలో భవనాల నిర్మాణం కోసం స్థలాలను కేటాయించారు, ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా వారం రోజుల్లో కుటుంబ సమగ్ర సర్వే పేరుతో నా చేపట్టిన సకల జనుల సమగ్ర సర్వేను గత ప్రభుత్వం ఇప్పటివరకు బయట పెట్టకపోవడానికి ప్రధాన కారణం కుల రాజకీయాలు మత రాజకీయాలను ప్రోత్సహిస్తూ ఎన్నికల్లో లబ్ధి పొందిందని ఇప్పటికీ విమర్శలు వస్తున్నాయి, దేశంలో రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా కూడా కేసీఆర్ చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే కోసం పెద్ద ఎత్తున ప్రజలు తమ తమ గ్రామాలకు తండోపతండాలుగా చేరుకొని కుటుంబ సమగ్ర సర్వేలో తమ తమ వివరాలను తప్పుడు లెక్కలు లేకుండా స్పష్టంగా తెలియజేస్తూ సర్వే చేయించుకున్న సంగతి తెలిసినప్పటికీ గత టిఆర్ఎస్ ప్రభుత్వం సర్వే వివరాలను జనాభా లెక్కలు కులాల వారీగా ఆర్థిక రాజకీయ సామాజిక విద్యాపరంగా ప్రజల స్థితిగతులను ఎందుకు బయట పెట్టలేదని ఇప్పటి విమర్శలు వస్తున్నాయి, ఆత్మగౌరవ భవనాల పేరుతో నా హైదరాబాదులో బ్రాహ్మణ, కమ్మ, వెలమ, గౌడ, వడ్డెర, యాదవ కురుమ, ముదిరాజ్ తదితర కులాలకు ఆత్మగౌరవ భవనాల పేర్కొన్న అప్పట్లో 90 కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ 60 ఎకరాల స్థలానికి కూడా గత టీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాదులో వివిధ ప్రాంతాలలో కేటాయిస్తూ ఇప్పటికి కొన్ని భవనాలను పూర్తి చేసింది, రాష్ట్రంలోని 36 సంచార కులాలను కలిపి హైదరాబాదులో 10 ఎకరాలలో 10 కోట్ల సంచార భవన ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తామని గత మాజీ ముఖ్యమంత్రి ప్రకటించాడు, ఇక్కడ ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆత్మగౌరవ భవనాల పేరుతో నా రాష్ట్రంలోని వివిధ కులాలకు గాలం వేశాడు, తినడానికి తిండి లేక గ్రామీణ ప్రాంతాలలో వివిధ కులవృత్తులతో జీవిస్తున్నాను అనేక కులవృత్తుల కుటుంబాలు ఉపాధి లేక జీవనాధారం లేక వీధిన పడ్డాయి, ఆత్మగౌరవ భవనాలు ముఖ్యం కాదు జీవనోపాధి ముఖ్యమంత్రి గ్రామాలలో సమగ్రమైన అభివృద్ధి జరిగినప్పుడే కుల వృత్తుల జీవితాలలో వెలుగులు నిండుతాయని ప్రజలు పదే పదే ప్రశ్నించినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదు, తమ జీవనాధారం కావాలని సమగ్రమైన అభివృద్ధి గ్రామాల్లో జరిగినప్పుడే ప్రజల జీవితాలు సుఖ సంతోషాలతో ఉంటాయని అంతేకానీ అనవసరమైన రాజకీయాలతో స్వార్థం కోసం కుల రాజకీయాలు చేపట్టి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ కుల వృత్తులను వివిధ రకాల కులాల ప్రజలను గత ప్రభుత్వం అట్టేట ముంచిందని ప్రజలు ఆరోపిస్తున్నారు, సమగ్ర కుటుంబ సర్వే ద్వారా గత ప్రభుత్వం దగ్గర లెక్కలు స్పష్టంగా ఉన్నప్పటికీ వాటిని బయట పెట్టకుండా గోప్యంగా ఎందుకు దాచిపెడుతుందని అప్పట్లో పదేపదే ఆరోపణలు వచ్చినా కూడా రహస్యంగా ఉంచడం వెనక రాజకీయ లబ్ధి పొందుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది, గత ప్రభుత్వంలో హైదరాబాద్ నగరంలో కోట్ల రూపాయల విలువైన స్థలాలలో నిర్మిస్తున్న ఆత్మగౌరవభవనాలను ఆయా కుల సంఘాలకు స్వాధీనం చేయాలని మిగిలిన భవనాలను కూడా వెంటనే నిర్మించి కుల సంఘాలను గ్రామాలలో కుల వృత్తులను నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహించి అభివృద్ధి దిశగా ముందుకు నడిపించాలని రాష్ట్రంలోని వివిధ కులాలకు చెందిన కులవృత్తుల కార్మికులు డిమాండ్ చేస్తున్నారు, గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఆత్మగౌరవ భవనాల పైన పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కూడా అప్పట్లో జరిగిన అవినీతిపై కూడా ఈ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు,

## లంబాడి హక్కుల పోరాట సంఘం?ఎల్ హెచ్ పి ఎస్? - తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్

మానుకోట జిల్లా /జూన్ 29 (గౌతమ్ న్యూస్): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి లంబాడి సామాజిక వర్గానికి చెందిన పోరిక బలరాం నాయక్ కే కేటాయించాలని లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుగలోతు భీమా నాయక్ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీకి డిమాండ్ చేశారు. శనివారం లంబాడి హక్కుల పోరాట సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో గుగులోతు భీమా నాయక్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి లంబాడీలు కీలక పాత్ర పోషించిన విషయం యావత్ రాష్ట్ర ప్రజలకి తెలిసిన విషయమే, కేవలం లంబాడీల ఓట్ల ద్వారానే ఓడిపోయామని సాక్షాత్తు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాము నిర్వహించుకున్న సమీక్ష సమావేశంలో మీడియా ముందు మాట్లాడారు. కానీ నేటి వరకు కాంగ్రెస్ పార్టీ లంబాడీలకు మొదటి మంత్రి వర్గం సమావేశంలో మంత్రి పదవి ఇవ్వడంలో కొంత మేరకు విఫలం అయింది, ప్రస్తుతం జరుగుతున్న మంత్రి వర్గ విస్తరణలో లంబాడీలకు మంత్రి పదవితో పాటు, తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వాలని భీమా నాయక్ డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి అనుభవం కలిగి కల్మషం లేని వ్యక్తి, పార్టీని నడపగలిగే సత్తా లంబాడీలలో కేవలం పోరిక బలరాం నాయక్ కే వుందని, కావున లంబాడి సామాజిక వర్గం నుండి బలరాం నాయక్ కి తప్పకుండా పిసిసి అధ్యక్ష పదవి కేటాయించాలని భీమా నాయక్ అన్నారు. ఈ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా సలహాదారుడు బాణోత్ విష్ణు నాయక్, మహబాద్ పార్లమెంట్ ఇంఛార్జి రాందాస్ నాయక్, డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మంగిలాల్ నాయక్, కురవి మండల అధ్యక్షులు శ్రీను నాయక్, వీరన్న నాయక్, సంపత్ నాయక్, రాములు నాయక్, రవి నాయక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బలరామునికే కాంగ్రెస్ అధ్యక్ష పదవి



## రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజురీయింబర్సుమెంట్ నిధులు విడుదల చేయాలి



నర్సంపేట/**జూన్ 29 (గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 7 వేల పైచిలుకు కోట్లు స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలనీ, నిధులు ఇవ్వకపోవడం ద్వారా విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ కోర్సు పూర్తి చేసిన కూడా వారి సర్టిఫికెట్లు కళాశాల యాజమాన్యాలు ఇవ్వడం లేదు. ఉన్నత చదువులకు మరియు ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న వారికి ఇబ్బందికరంగా మారింది. కావున ఇట్టి విషయంలో మీరు విద్యార్థులకు న్యాయం చేసే విధంగా కోరుతున్నాము. జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థసారథి నర్సంపేట

## జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ఏటూరునాగారం మండల అధ్యక్షులుగా గంపల శివకుమార్



ఏటూరునాగారం(ములుగు) **/జూన్ 29(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్బీ జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాలు మేరకు ములుగు జిల్లా ఏటూరునాగారం మండల శాఖ అధ్యక్షులుగా గంపల శివకుమార్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు ప్రకటించారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం ధ్యేయంగా అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాల మేరకు పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏటూరునాగారం మండల అధ్యక్షుడు నియమితులైన గంపల శివకుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకి ఈ పదవి కట్టబెట్టిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి)ని మండలంలో, జిల్లాలో బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు. మండలంలో అన్ని గ్రామ కమిటీలను పూర్తిచేస్తానని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటానని స్పష్టం చేశారు.

## అంగన్వాడి ఏకరూప దుస్తులు జులై 5వ తేదీ వరకు సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ఏటూరునాగారం(ములుగు) **/జూన్ 29(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: అంగన్వాడి ఏకరూప దుస్తులను జూలై 5వ తేదీ వరకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ , డి ఆర్ డి ఏ శ్రీనివాస్ కుమార్ తో కలిసి పాల్సాబ్ పల్లి గ్రామంలో మహిళ సంఘ సభ్యులు సిద్ధం చేస్తున్న ఏకరూప దుస్తుల కుట్టు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలని ఉద్దేశంతో ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియను ఆసక్తి కలిగిన మహిళ స్వయం సంఘాల సభ్యులకు అందించడం జరిగిందని తెలిపారు. ఏకరూప దుస్తుల తయారీలో నాణ్యత పాటించాలని , ఒక క్రమ పద్ధతిలో కుట్టే ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించిన గడువులోపు అంగన్వాడి విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీకి సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం , ఏపీఎం, తదితరులు పాల్గొన్నారు



## ధరణి దరఖాస్తుల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు

### సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్.



ఏటూరునాగారం(ములుగు) **/జూన్ 29(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ఏ కమీషనర్. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/ నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తరువాత సంబంధిత ధరణి దరఖాస్తులను ఆన్లైన్లో అప్డేట్ చేసి డిస్పోజ్ చేయాలని అన్నారు. ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణ సంబంధించి ఎల్ 0 పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ 1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం వారం రోజుల్లో పూర్తి చేసి ఆన్లైన్ లో పెండింగ్ ధరణి దరఖాస్తులు డిస్పోజ్ చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్ డి ఓ సత్య పాల్ రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మానుకోటలో డిఎస్ శ్రీనివాస్ కి ఘన నివాళులర్పించారు



మానుకోట జిల్లా **/జూన్ 29(గౌతమ్ న్యూస్):** శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ పిసిసి అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ స్వర్గస్తులైనారు అని తెలుపుతూ చింతిస్తు, అతని ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ దేవునికి మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాము. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య, టౌన్ ఉపాధ్యక్షులు బట్టు దేవ్ సింగ్, ప్రధాన కార్యదర్శి బండారూ చిరంజీవి, ఓ.బి.సి స్టేట్ జాయింట్ సెక్రెటరీ పింద్రాల రాందాస్, 26,వ వార్డు అధ్యక్షుడు బండి వెంకన్న, భూక్యా సురేష్, రమణ బోయిన వీరన్న, సార్ ఆ దేవుడు మీ ఆత్మకు శాంతి చేకూర్చాలని మరొక్కసారి మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాము.

## రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఆధిపత్యం లో అగ్రవర్ణాల రాజ్యం!! దేశంలో మారని దుస్థితి!!



## ఓట్లు మావి సీట్లు మీకా!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో/**జూన్ 29 (గౌతమ్ న్యూస్):** 1950 జనవరి 26న భారత రాజ్యాంగం ద్వారా భారతదేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చింది భారత రాజ్యాంగం అమలుపరిచిన తర్వాత స్వాతంత్ర భారత దేశ సర్వ సత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించింది, అప్పటినుంచి లోక్సభలో 543 మంది పార్లమెంటు సభ్యులు రాజ్యసభలో 245 మంది రాజ్యసభ సభ్యులుగా ప్రాతినిధ్యం వహిస్తూ చట్టసభల్లో ఈ భారతదేశంలోని 136 కోట్ల జనాభాలో అగ్రవర్ణాలు 36 కోట్లు ఉండగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాతులకు చెందిన జనాభా 100 కోట్లు ఉన్నప్పటికీ రిజర్వేషన్ ఫలాలలో ఉద్యోగ పదవులలో చట్టసభల్లో అగ్రవర్ణాలే ప్రాతినిధ్యం వహిస్తున్నారని చెప్పడంలో సందేశం లేదు, 100 కోట్ల మంది భారత దేశంలో జనాభాలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు ఉన్నప్పటికీ అన్నీ రంగాలలో రాజకీయంగా ఆర్థికంగా సాంఘికంగా విద్యాపరంగా ఉద్యోగ పరంగా వెనుకి నెట్టి వేయబడ్డారు, దేశవ్యాప్తంగా చట్టసభల్లో రిజర్వేషన్లు ప్రకారం పరిశీలిస్తే ఎస్టీలు 7.5% రిజర్వేషన్ ఉండగా ఎస్సీలకు 15% రిజర్వేషన్ బీసీలకు 27% రిజర్వేషన్ లు అనుభవిస్తున్నారు, ఎస్టీల జనాభా 7% ఉన్న రిజర్వేషన్ల లో కేవలం మూడు శాతం మంది మాత్రమే ఉద్యోగులుగా పనిచేస్తున్నారు, అదేవిధంగా ఎస్సీ జనాభా 18% ఉన్నప్పటికీ ఉద్యోగ రంగాలలో 8 శాతం మంది ఉద్యోగులు మాత్రమే పనిచేస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి, బీసీ జనాభా 52% ఉన్నప్పటికీ ఉద్యోగాల విషయానికొస్తే ఏడు శాతం మాత్రమే పని చేస్తున్నారు, అదేవిధంగా మైనార్టీ జనాభా విషయానికొస్తే 8 శాతం ఉన్న మైనార్టీలు కేవలం ఒక్క శాతం ఉద్యోగ రంగాలలో ఉద్యోగాల అనుభవిస్తున్నారు, ఓసి జనాభా 15% ఉన్న జనాభాకు 81% ప్రభుత్వ ఉద్యోగులుగా రాజకీయాలలో ముందంజలో ఉన్నారు, అయినప్పటికీ మళ్లీ రిజర్వేషన్ల కోసం అగ్రవర్ణాలు అన్ని రంగాల్లో ముందు ఉన్నప్పటికీ తమకు రిజర్వేషన్లలో నష్టం వాటిల్లుతుందని పదేపదే ఆందోళన చేపట్టడం డిమాండ్ చేయడం ఎప్పుడు ఏడుస్తూ గడబిడ చేస్తూ ఈ దేశ చట్టసభలను నిలదీస్తున్నారు, రాజకీయాల్లో అగ్రవర్ణాలు పెత్తనం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద మొత్తం కూడా కొల్లగొట్టుకొని కబంధ హస్తాల్లో కోట్ల రూపాయల ఆస్తులు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ అక్రమ సంపాదనలు వ్యాపారాల పేరుతో నా ఫ్యాక్టరీలు, హాస్పిటల్లో, సినిమాలు, క్రీడారంగాలు కళారంగాలు, వివిధ కంపెనీలు, ఎరువులు మందుల షాపు లు, షాపింగ్ మాల్స్, షేర్ మార్కెట్ ప్రైవేట్ బ్యాంకులు, చిట్ ఫండ్స్, కార్పొరేట్ పాఠశాలలు కళాశాలలో, రియల్ ఎస్టేట్ రంగంలో ఎలాంటి రిజర్వేషన్లు లేని అగ్రవర్ణాలు 85% సంపాదన చేతుల్లో పెట్టుకొని ఈ దేశాన్ని రాజ్యమేలుతున్నారు అనే విమర్శలు వస్తున్నాయి, అక్కడక్కడ ఎక్కడ ఎక్కడో ఒకచోట ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు ఉద్యోగులుగా చలామణి అవుతున్నప్పటికీ ఓర్వలేక అగ్రవర్ణాలు అన్యాయం జరిగినట్లు నోరు పెద్దగా చేసుకుని పేదరికంలో మగ్గుతున్న ఎస్సీ ఎస్టీ



బీసీ మైనార్టీ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపిస్తున్నారు, వేలాది సంవత్సరాల నుంచి ఈ దేశంలో వెట్టి చాకిరికి బానిసత్వానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు శ్రమ దోపిడీకి గురై జీవిస్తున్నప్పటికీ దేశానిర్మాణానికి కంకణం కట్టుకొని పనిచేసిన ఎస్సీ ఎస్టీ బిసి జాతులకు చెందిన ప్రజల పట్ల ఎందుకు చిన్న చూపు చూస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు, ఈ దేశ నిర్మాణానికి ప్రధాన కర్తవ్యం వహించిన వెనుకబడ్డ కులాలను జాతులను పక్కకు నెట్టివేసి అన్ని రంగాల్లో అగ్రవర్ణాల ప్రాతినిధ్యం అంతా ఇంతా కాకుండా మితిమీరు పోతుందనే విమర్శలు వస్తున్నాయి, దేశంలోని వివిధ రాష్ట్రాలలో అసెంబ్లీలో పార్లమెంట్ చట్టసభల్లో రిజర్వేషన్ల ప్రాతిపదికన పదవులు ఇవ్వకుండా ఎక్కడ చూసినా రాజకీయంగా ఉద్యోగ పరంగా సాత్వికంగా విద్యాపరంగా అగ్రవర్ణాల పెత్తనం నేటికి చలామణి అవుతుందని పదే పదే దేశంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు ఎంత మొత్తుకున్నా ఫలితం శూన్యం, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల వద్ద ఎలాంటి సంపాద డబ్బు వ్యాపార లావాదేవీలు బిజినెస్ లు లేకపోవడం శ్రమ దోపిడికి గురి కావడం ఒకపక్క ఇలాంటి సంపద లేకపోవడం దారిద్రియం వెంటాడుతున్న ఈ తరుణంలో అగ్రవర్ణాల పెత్తనం రోజురోజుకు మితిమీరి పోతుందని దేశవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి, కాయ కష్టం చేసుకుని రిజర్వేషన్ ఫలాలకు దూరంగా ఉంటూ జీవిస్తూ ఎదుగుతున్న సమయంలో అగ్రవర్ణాల అణిచివేత అంతుచిక్కకుండా చాప కింద నీరులా ప్రవర్తిస్తుందని పలువురు వ్యక్తం చేస్తున్నారు, భారతదేశమంటే భూస్వాములకు పెట్టుబడిదారులకు బడా పారిశ్రామిక వేతలకు నిలయంగా తయారవుతుందని పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కష్టాలను బాధలను కన్నీటిని నష్టాన్ని తీర్చే నాథుడే కరువయ్యాడు, దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనసులో అనే గొప్ప గొప్ప పదాలు నినాదాలు నీతి వాక్యాలు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నిస్తున్నారు ప్రజలు దేశమంటే భూస్వాములు పెట్టుబడిదారుల కోసం కాదు దేశమంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల అభివృద్ధి చెందిన నాడే భారతదేశం అభివృద్ధి దిశలో పురోగతి సాధిస్తుందని ఇప్పటివరకు ఈ దేశాన్ని దోచుకుంటూ దాచుకుంటున్న ఈ దేశాన్ని పరిపాలిస్తున్న ప్రభుత్వాలకు రాజకీయ నాయకులకు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఈ దేశ ప్రజలు మరోసారి హెచ్చరిస్తున్నారు, నిర్విరామంగా ఎంతో కష్టపడి రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి రాజ్యాంగంలోని చట్టాలను హక్కులను హరిస్తూ అంచి వేయడానికి పాలక ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని విమర్శిస్తున్నాయి, ఇప్పటికైనా భారతదేశానికి స్వాతంత్రం లభించి నేను 78 సంవత్సరాల కాలం పూర్తవుతున్నప్పటికీ దేశంలోని పేదరికం వెంటాడుతుంది వేటాడుతుంది పేద ప్రజలను అభివృద్ధి దిశలో ముందుకు నడిపించడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని అప్పుడే ఈ దేశం ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలబెట్టాలని పలువురు కోరుతున్నారు,

## పడకేసిన పల్లె ప్రగతి!!

## గ్రామాల్లో లోపించిన పరిశుభ్రత!!! స్పెషల్ ఆఫీసర్ల పాలనలో అపరిశుభ్రత!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో **/జూన్ 29(గౌతమ్ న్యూస్):** గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 9 సంవత్సరాల కాలం పాటు పల్లె ప్రగతి పేరుతో పట్టణ ప్రగతి పేరుతో గ్రామాలలో పట్టణాలలో పరిశుభ్రత లోపించకుండా ఎప్పటికప్పుడు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ అప్పటి ప్రభుత్వం గ్రామాలలో సిసి రోడ్లతో పాటు డ్రైనేజీలు వీధిలైట్లు మరుగుదొడ్లు, డంపింగ్ యార్డ్, స్మశాన వాటికల పేరుతో కోట్ల రూపాయల నిధులు ఖర్చుపెట్టి గ్రామాలలో అభివృద్ధి



దిశగా అడుగులు వేసినప్పటికీ ఇటీవల 2019 సంవత్సరం ఆగస్టు నెలలో సర్పంచుల పదవీకాలం పూర్తి కావడం స్పెషలాఫీసర్ల పాలన లోకి గ్రామాలు వెళ్లిపోయాయి, స్పెషల్ ఆఫీసర్ల పాలన దాదాపు సంవత్సరం కాలం వస్తున్నప్పటికీ ఇప్పటివరకు గ్రామపంచాయతీ



ఎన్నికలు నిర్వహించకపోవడం మూలంగా గ్రామాల్లో పారిశుధ్యం మురుగు కాలువల అపరిశుభ్రత ఎక్కడ చూసినా దోమలు ఈగలు, క్రిమి కాటకాలు, బ్యాక్టీరియా వంటి వైరస్ వ్యాధులతో గ్రామాలలో ప్రజలు నిత్యం వైరల్ జ్వరాలు, అంటువ్యాధులకు గురవుతూ అలమట్టిచ్చిపోతున్నారు, 2019 నాటికి స్వచ్ఛభారత్ పేరుతోన మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2014 అక్టోబర్ రెండు న గాంధీ జయంతి రోజు ఢిల్లీలోని దళితవాడలో స్వచ్ఛభారత్ పథకాన్ని ప్రారంభించి బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయరాదని మురుగు కాలువలు, రోడ్లు, చెత్తాచెదారం వెయ్యకుండా శుభ్రంగా ఉంచుకోవాలని లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా చీపురు కట్ట పట్టుకుని ఢిల్లీలో రోడ్లు శుభ్రం చేసినప్పటికీ నేటికీ స్వచ్ఛభారత్ అనుకున్న లక్ష్యాన్ని సాధించలేదు, స్వచ్ఛభారత్ పేరుతో నా దేశంలో తొమ్మిది కోట్ల 80 లక్షల మందికి మరుగుదొడ్లు నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో ప్రవేశపెట్టిన పథకం గ్రామాలలో గ్రామ కార్యదర్శి చేతివటం స్పెషల్ ఆఫీసర్ల అవినీతి గ్రామ సర్పంచులు కూడా అప్పట్లో మరుగుదొడ్ల నిర్మాణంలో భారీ మొత్తంలో అక్రమాలకు పాల్పడ్డట్లు ఆరోపణలు ఉన్నాయి, ముఖ్యంగా నాగర్కర్నూల్ జిల్లాలోని



పెద్దకొత్తపల్లి మండలం కల్వకోలు చిన్నపరావుపల్లి, గంట్రావుపల్లి నారాయణ పల్లి, సాతాపూర్, చిన్న కొత్తపల్లి, యాపట్ల, తదితర గ్రామాలలో మరుగుదొడ్ల నిర్మాణంలో భారీ అక్రమాలు జరిగినట్లు ఆయా గ్రామ ప్రజలు ఆరోపించారు, గ్రామాలలో స్పెషలాఫీసర్ పాలన రావడం గ్రామ కార్యదర్శులు గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండకుండా ఎప్పుడో ఒకసారి కనిపించడం ప్రతి చిన్న పనికి కూడా చేతివాటం డబ్బు ఇస్తే తప్ప సంతకాలు చేయని పరిస్థితి నెలకొన్నదని ఆయా గ్రామాల ప్రజల ఆరోపిస్తున్నారు, మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు ఇంటి అనుమతులు, జనన మరణ ధ్రువీకరణ పత్రాలలో, గ్రామాలలోని కార్యదర్శులు పెద్దకొత్తపల్లి మండలంలో కొన్ని గ్రామాలలో విచ్చలవిడిగా విరంగం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి, కొంతమంది గ్రామ కార్యదర్శులు చేస్తున్న తప్పుడు పనుల వల్ల మిగతా వాళ్లకు కూడా చెడ్డపేరు వస్తుందని గ్రామాల్లో ఎక్కడ చూసినా పారిశుధ్యం లోపించిందని వీధిలైట్ల తో పాటు డ్రైనేజీలు, రోడ్లు అధ్వానంగా తయారైనట్లు ఆయా గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు, స్వచ్ఛభారత్ అనుకున్న మేర లక్ష్యం సాధించకపోవడం పల్లెల్లో ప్రగతి పై దృష్టి పెట్టకపోవడం ప్రభుత్వం ఇటీవల మారడం గ్రామపంచాయతీ ఎన్నికల సకాలంలో నిర్వహించకపోవడం ఇందుకు కారణమని తెలుస్తుంది, ముందే వర్షాకాలం వర్షాలు కురుస్తున్న సమయంలో గ్రామాలలో దోమల కాటు బ్యాక్టీరియా వైరల్ మలేరియా డెంగ్యూ ఉండే జ్వరాలు బారిన పడి ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి నెలకొన్నదని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యం వేరైనప్పటికీ గ్రామాలలో ప్రభుత్వం లక్ష్యం నీరు గారి పోతుందని చెప్పవచ్చు ఎక్కువ శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేని ప్రభుత్వాలు రకరకాల పేరుతో నా స్వచ్ఛభారత్, పల్లె ప్రగతి, హరితహారం పేరుతో నా మొక్కుబడిగా కార్యక్రమాలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి, భారతదేశంలో పల్లె సీమలు పట్టుకొమ్మలు అయినప్పటికీ రోజు రోజుకు పల్లె సీమల్లో పారిశుద్ధ్యం పేరుకపోతుందని విమర్శలు వస్తున్నాయి, ఇప్పటికైనా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి జిల్లాలోని వివిధ మండలాల్లో ముఖ్యంగా పెద్దకొత్తపల్లి మండలంలో వివిధ గ్రామాలలో మరుగుదొడ్ల నిర్మాణంలో జరిగిన అక్రమాలను ప్రస్తుతం గ్రామ కార్యదర్శిల పనితీరుపైన దృష్టి పెట్టాలని ఆయా గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు,

## పాంబండ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి 25000/- విరాళం అందజేసిన ప్రముఖ సంఘ సేవకులు

### శివంపేట్ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



నర్సాపూర్/జూన్ 29 (గౌతమ్ న్యూస్): శివంపేట్ మండల్ పంబండ గ్రామంలో నూతనంగా నిర్వహిస్తున్న అంబేద్కర్ విగ్రహానికి, ప్రముఖ సంఘ సేవకులు, మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సభ్యులు, శివంపేట్ మండల్ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, వారి సొంత నిధుల నుండి 25,000 వేల రూపాయలు విరాళం అందజేశారు ఈ కార్యక్రమంలో,శివంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, రాజశేఖర్ గౌడ్, యాదగిరి కృష్ణ సత్తయ్య మానేయ, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్




మెట్పల్లి/జూన్ 29 (గౌతమ్ న్యూస్): శుక్రవారం సాయంత్రం సమయంలో మెట్పల్లి ఎస్సై చిరంజీవి సమక్షంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పందంగా ఇద్దరు వ్యక్తులు పోలీస్ వారిని చూసి పారిపోవడం ప్రయత్నించగా పోలీసులకు అనుమానం వచ్చి వెంబడించి పట్టుకొని విచారించగా వాళ్ళు మహారాష్ట్ర నివాసుల మని తెలిపారు. వాళ్ళ పేర్లు.కిరణ్. సురేష్. హనుమంతు ముగ్గురు కలిసి మెట్పల్లి పరిసరా ప్రాంతంలో దొంగతనాలు చేసినాము అని తెలిపినారు. ఇద్దరు దొరికిన . వాళ్ళ దగ్గర నుండి ఉపయోగించే ఇనుప కిడ్డీలు 5000 రూపాయలు నగదు స్వాధీనం చేసుకోవడమైనది..గతంలో అక్టోబర్ 2023 వెల్లుల్ల రోడ్ లోని హనుమాన్ నగర్ లో భాస రుద్రయ్య ఇంట్లో సుమారు పై తులాల బంగారం ఒక సెల్ ఫోన్ దొంగలించబడినది. ఏప్రిల్2024 వెల్లుల్ల గ్రామంలో పోచంపల్లి లక్ష్మి ఇంట్లో సుమారు ఐదు తూ లాల బంగారం. సిల్వార్ వస్తువులు కొంత నగదు దొంగతనం చేశామని ఆ ఇద్దరు వ్యక్తులు తెలిపారు. ఒకరు పరారి లో ఉన్నారు.సి ఐ నిరంజన్... %ా×%. చిరంజీవి. తెలిపారు.

## మున్నూరు కాపు కులంలో మచ్చలేని మారాజు

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నాయకులు శంతన్ రామరాజు



మానుకోట జిల్లా /జూన్ 29 (గౌతమ్ న్యూస్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పిసిసి చీఫ్ డి.ఎస్ శ్రీనివాస్ మరణం పట్ల శ్రద్ధాంజలి ఘటించిన మానుకోట మున్నూరు కాపు పటేల్ సంఘం. శనివారం మహబూబాబాద్ కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, పిసిసి మాజీ అధ్యక్షులు డి.ఎస్ శ్రీనివాస్ మరణించగా శ్రద్ధాంజలి ఘటించి పూలమాలవేసి నివాళులర్పించిన మున్నూరుకాపు మానుకోట పటేల్ సంఘం. మానుకోట మున్నూరుకాపు పటేల్ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమనికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నాయకులు శంతన్ రామరాజు పాల్గొని, మాట్లాడుతూ డీ.ఎస్ శ్రీనివాస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నో పదవులు అధిరోహించి బిసి మున్నూరుకాపు కులంలో మచ్చలేని మారాజుగా వెలుగొంది. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఒకసారి రాజ్యసభ సభ్యుడిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన అపర చాణిక్యుడు అని, డిఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంతోమంది ఎన్ఎస్యూఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రస్తుతం రాష్ట్రంలో మంత్రి పదవులు అనుభవిస్తున్న మంత్రులు గాని, ఎమ్మెల్యేలు గాని డి.ఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎదిగిన వ్యక్తులే, ఆయన మరణం తెలంగాణ రాష్ట్రానికి ఎంతో బాధాకరము. అప్పటి ఏ.ఐ.సి.సి చైర్మన్ సోనియా గాంధీ ని మెప్పించి తెలంగాణ రాష్ట్రం రావటానికి డి.ఎస్ శ్రీనివాస్ పాత్ర ఎంతో కీలకం అని ఆయన చేసిన సేవలు తెలంగాణ ప్రజలు అందరూ కూడా గుర్తుంచుకుంటారని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి అని ఆ దేవుని ప్రార్థిస్తున్నాం. మహబూబాబాద్ మున్నూరు కాపు ఉద్యోగ సంఘం ఆఫీసు జరిగిన కార్యక్రమంలో సంగం కార్యదర్శి పిట్టల శ్రీకాంత్, ఉద్యోగ సంఘం నాయకులు, జిన్నా రెడ్డి శ్రీనివాస్, నాగేందర్, ఆవుల కుమార్, నాయకులు రావి శెట్టి శేఖర్, రామరాజు ప్రవీణ్, శిరం శెట్టి రఘు, పిట్టల చెంద్రశేకర్, నరేష్, మున్నూరు కాపు నాయకులు పాల్గొన్నారు.

## టెక్స్ టైల్ పార్క్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి

### వ్యాపారుల కంటే నిర్వాసితుల ఉపాధికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి
### పరిశ్రమకు ఉపయోగపడని భూములను తిరిగి నిర్వాసితులకు ఇవ్వాలి
### ప్రచారార్భాటంగా తూతూ మంత్రంగా సీఎం పర్యటన
### ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్



వరంగల్/జూన్ 29 (గౌతమ్ న్యూస్): కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేసి లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తామని గత ప్రభుత్వం రైతుల వద్ద సేకరించిన వందల ఎకరాల భూమి నిరుపయోగంగా మారిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి కల్పించి నిర్వాసితులకు నిరుద్యోగ యువతకు తోడ్పాటు కల్పించాలని అఖిల భారత రైతు సమైక్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం సంగెం గీసుకొండ మండల పరిధిలోని సుమారు 1300 ఎకరాల రైతులు రెండు పంటలు పండించే భూమిని టెక్స్టైల్ పార్కు కోసమని రైతుల వద్ద నుంచి బలవంతంగా సేకరించి 8 సంవత్సరాలు పాలన కొనసాగించిన ఎలాంటి పరిశ్రమలు గాని ఉపాధి కల్పన గాని చేపట్టలేదని పైగా భూమి కోల్పోయిన రైతులు భూమిపై ఆధారపడిన కూలీలు జీవనాధారం కోల్పోయారని భూ సేకరణ చట్టం సరిగ్గా అమలు చేయకుండా నిర్వాసితులను అనేక ఇబ్బందులకు గురి చేశారని ఇలాంటి పరిస్థితుల్లో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తూర్పు మంత్రంగా ప్రచార ఆర్భాటం కోసం పర్యటనలు చేపట్టకుండా భూములు కోల్పోయిన నిర్వాసితులకు చట్ట ప్రకారం రావాల్సిన పరిహారం ఉపాధి నివాసం కల్పించి పరిశ్రమలకు ఉపయోగం లేని భూములను తిరిగి రైతులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. టెక్స్టైల్ పార్కు కోసం సేకరించిన భూముల చుట్టుపక్కల కొంతమంది దళారులు రైతులను మభ్యపెట్టి తక్కువ ధరకు భూములు కొనుగోలు చేసి రైతులను మోసం చేశారని అట్టి భూములను గుర్తించి తక్షణమే రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. గత ఎనిమిది సంవత్సరాలుగా భూములు కోల్పోయిన రైతులు నిర్వాసితులు ఎలాంటి జీవన ఆధారం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని మరోవైపు భూముల ధరలకు రెక్కలు వచ్చి ఆకాశాన్ని తాకాయని ఇలాంటి పరిస్థితులలో నిర్వాసితులకు నిరుద్యోగ యువతకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి పార్కు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని తద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై నమ్మకం ఏర్పడుతుందని అన్నారు. లేకపోతే గత ప్రభుత్వంపై నిర్వాసితులు ఏ విధంగానైతే పోరాటం చేపట్టారో అలాంటి పోరాటాలకు శ్రీకారం చుట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవం

నల్లబెల్లి /జూన్ 29 (గౌతమ్ న్యూస్): గత పాలకులు హరితహారం కార్యక్రమంతో ముందుకు పోగా కాంగ్రెస్ ప్రభుత్వం వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తుంది ఈ మేరకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెలలో రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించనున్నారు ఇందులో భాగంగా వనమహోత్సవం కార్యక్రమంలో మన జిల్లాలో 25,83,550





మొక్కలు నాటాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు ఈ మేరకు అవసరమైన మొక్కలను పంచాయతీ అటవి శాఖల నర్సరీ ల్లో పెంచుతున్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా స్థాయిలో అధికారులతో సమావేశం నిర్వహించినట్లు సమాచారం ప్రస్తుతం వానలు కురుస్తున్న నేపథ్యంలో మొక్కలు నాటేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు ఖాళీ స్థలాల గుర్తింపు, కొత్త రోడ్లు ,ఆర్ అండ్ బి, పంచాయతీ .నేషనల్ హైవే రోడ్ల వెంబడి మొక్కలు నాటేలా దృష్టి సారించారు. వనమహోత్సవంలో భాగంగా 323 గ్రామ పంచాయతీల్లో 339 నర్సరీలను పంచాయితీ అటవీ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు వీటిలో 25,56,000 మొక్కలను సిద్ధం చేశారు అవసరమైన మొక్కలు అటవీ శాఖ అధికారులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నారు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు ప్రభుత్వ శాఖల వారీగా లక్ష్యాన్ని నిర్దేశించారు పంచాయతీరాజ్ శాఖకు అత్యధికంగా ఏడు లక్షలు గ్రామీణాభివృద్ధి శాఖకు 6,14,250 జి డబ్ల్యు ఎం సి 5 లక్షలు నర్సంపేట మున్సిపల్ కు 1,08,500 వ్యవసాయ శాఖకు లక్ష కేటాయించగా మిగతా శాఖలకు 95,000 నుంచి 500 వరకు కేటాయించారు

### ఏర్పాట్లు చేస్తున్నాం..

నర్సరీలో మొక్కలు పెంచుతున్నాం వర్షాలు సమృద్ధిగా కురిస్తే జూలైలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం జిల్లా వ్యాప్తంగా ,25,83 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు ఇప్పటికే వివిధ శాఖలకు లక్ష్యాన్ని నిర్దేశించాం ప్రభుత్వానికి ఆదేశాలు రాగానే వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం

కౌసల్య దేవి డి ఆర్ డి ఓ, వరంగల్.

# ప్రభుత్వ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు సహకరించాలి

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/జూన్ 29 (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం కలెక్టరేట్ : ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో భాగంగా సంబంధిత వర్గాలకు సకాలంలో రుణాలు అందజేసి బ్యాంకర్ లు సహకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఐ డి ఓ సి కార్యాలయం లోని సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. జిల్లాలో ఉన్న బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వశక్తి సంఘాల రుణాలు రికవరీ, పీఎం స్వానిధి రుణాలు,ఎఫ్.పి.ఒల ఏర్పాటు , ఇతర అంశాల పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత సంవత్సరం 2710 కోట్ల రూపాయల పంట రుణ లక్ష్యానికి మర్చి చివరి వరకు రూ.1400.24 కోట్లు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. రైతు రుణాల పంపిణీ అంశంపై బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. హెచ్ డి ఫ్ సి బ్యాంక్ , ఐసిఐసిఐ తక్కువ పంట రుణాల పంపిణీ గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశం పై వారికి అవగాహన కల్పించాలని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను పంట రుణాలకు జమ చేసుకోవడానికి వీలు లేదని, సదరు నియమాలను బ్యాంకర్లు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా లో పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లకు అందించి త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతంలో బ్యాంకర్లకు అందాల్సిన గ్రూపు వివరాలు వెంటనే అందజేసేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పట్టణాలలో సైతం మెప్మా బృందాల వివరాలు బ్యాంకులకు అందించి రుణాలు మంజూరి జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో మరియు పట్టణ ప్రాంతాలలో వున్న స్వశక్తి సంఘాలు వున్న ఎన్ పీ.ఏ రుణాల రికవరీ పై శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలు, మరియు రాయితీల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని, తద్వారా ప్రజలకు ఆదాయం చేకూర్చాలని కలెక్టర్ తెలిపారు. గిరిజనులు అధికంగా ఉన్న ఈ జిల్లాలో వారి అభివృద్ధి కొరకు కూరగాయల సాగు, నర్సరీలు, కోల్డ్ స్టోరేజ్ మరియు వ్యవసాయం సులువుగా చేసుకునేందుకు వీలుగా ఉపయోగపడే వ్యవసాయ పనిముట్లకు అవసరమైన రుణాలు మంజూరు చేసి వారి అభివృద్ధికి తోడ్పడాలని బ్యాంకర్లకు కలెక్టర్ తెలిపారు. డి ఆర్ డి ఏ, వ్యవసాయ శాఖ మరియు బ్యాంకర్లు దీనిపై దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం నాబార్డ్ కు సంబంధించిన జిల్లా 2024-25 రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు . ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యాచందన , లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి ,జిల్లా సంక్షేమ అధికారి సంజీవరావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ, ఏ డి ఏ రవి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్ డి వో పృధ్వి, సుజిత్ కుమార్ డిడిఎం నాబార్డ్, వివిధ బ్యాంకు మేనేజర్లు , సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# నీట్ పేపర్ లీకేజ్ పై నరేంద్ర మోడీ బాధ్యత వహించాలి

### నీట్ లీకేజీ పై సుప్రీమ్ కోర్టు జడ్జితో విచారణ జరిపించాలి.
### ఎంబిబిఎస్ అర్హత పరీక్షలను నిర్వహించే అధికారం రాష్ట్రాలకు ఇవ్వాలి.
### నీట్ పరీక్ష ను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలి.
### నీట్ లీకేజీ పై పీ డి ఎస్ యు విద్యార్థి నాయకులను నిరసన.
### పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.




బయ్యారం/జూన్ 29 (గౌతమ్ న్యూస్): ఎంబిబిఎస్ ఇతర వైద్య విద్య, కోర్సుల్లో ప్రవేశాలకు నిర్యహిం నీట్ యూజీ ఎంట్రన్స్ లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ... ఎంబీబీఎస్ ఇతర వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కొరకు నిర్వహించిన నీట్ యూజీ ఎంట్రన్స్ లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలకు దేశ ప్రధాని మోడీ ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటని బీహార్ లో రూ. 30 లక్షలకు నీటి ప్రశ్న పత్రాలు విక్రయించారని ఈ వ్యవహారంలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నప్పటికీ కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని వారు మండిపడ్డారు. నీట్ పరీక్ష ఫలితాలలో 67 మందికి మొదటి ర్యాంకు ఎలా? సాధ్యమైందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నీట్ పరీక్షలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకంగా 67 మందికి మొదటి ర్యాంకులు రావడం ఎన్నో అనుమానాలకు తవిస్తుంది అని అన్నారు. ఒకే సెంటర్ నుంచి పరీక్ష రాసిన 8 మంది విద్యార్థులకు 720 మార్కులు రావడం చూస్తే బిజెపి హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తున్నది అని అంటున్నారు. ఎంట్రన్స్ పరీక్ష ఫలితాలను విడుదల తేదీలను పది రోజులు ముందుకు జరిపి సరిగ్గా ఎన్నికల ఫలితాల రోజే ప్రకటించడం కూడా అనేక సందేహాలకు తవిచ్చిందన్నారు. ఇప్పటికైనా నీట్ పరీక్ష లీకేజ్ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని అన్నారు. నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలను ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యత వహిస్తూ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. నీట్ పరీక్షలను రాష్ట్రాల పరిధిలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరవింద్, జైపాల్, ప్రకాష్, రాజు, మహేందర్, సంతోష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ నియామక పరీక్షల షెడ్యూల్



హైదరాబాద్/జూన్ 29 (గౌతమ్ న్యూస్): తెలంగాణలో డీఎస్సీ పరీక్ష ల షెడ్యూల్ విడుదలైంది. జులై 18 నుంచి అగస్ట్ 5 వరకు పరీక్షలను నిర్వహిం చనున్నారు. సీబీఆర్టీ విధానంలో రోజుకు రెండు షిఫ్టలలో పరీక్షలు నిర్వహిస్తారు. తెలంగాణలో 11,062 ఉపాధ్యాయ ఖాళీలు ఉండగా 2.79 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. జులై 18న మొదటి షిఫ్ట్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్, రెండో షిఫ్ట్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ పరీక్ష నిర్వహి స్తారు. జులై 19న సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష,జులై 20న ఎస్జీటీ, సెకండరీ గ్రేడ్ ఫిజికల్, స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షలు,జులై 22న స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ పరీక్ష,జులై 23న సెకండరీ గ్రేడ్ టీచర్స్ పరీక్ష,జులై 24న స్కూల్ అసిస్టెంట్ %-% బయలాజికల్ సైన్స్ పరీక్ష,జులై 25న స్కూల్ అసిస్టెంట్ తెలుగు, ఉర్దూ, మరాఠీ పరీక్షలు,జులై 26న తెలుగు భాషా పండిట్, సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష,జులై 30న స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ పరీక్ష....,

## మెగా టెక్స్టైల్ పార్కులో మొక్కలు నాటిన సీఎం రేవంత్



వరంగల్ /జూన్ 29 (గౌతమ్ న్యూస్): వరంగల్ జిల్లా గీసుకొండ మండలం శాయంపేటలోని మెగా టెక్స్ టైల్ పార్క్ కు సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారు. సీఎంకు మంత్రులు కొండా సురేఖ, సీతక్క స్వాగతం పలికారు. వన మహోత్సవంలో భాగంగా మెగా టెక్స్టైల్ పార్కులో సీఎం మొక్కలు నాటారు. అనంతరం ప్రభుత్వ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణాన్ని పరిశీలించనున్నారు. హనుమకొండలో మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించనున్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిపై సమీక్షించనున్నారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక



## రెడ్ బుక్ అనేది కక్ష సాధింపు కాదు ఆ అధికారులపై చర్యలు..



రెడ్ బుక్ అనేది కక్ష సాధింపు చర్య కాదని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గత ప్రభుత్వంలో నిబంధనలు పాటించని అధికారులపై చర్యలు తీసుకోవడానికి మాత్రమే అని స్పష్టం చేశారు. వైజాగ్ సీపీ కార్యాలయంలో డీజీపీ, ఇతర పోలీసు ఉన్నతాధికారులతో గురువారం హోంమంత్రి అనిత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సోషల్‌మీడియాలో నేటికీ నేనూ బాధితురాలినే అని చెప్పారు. అసభ్య పోస్టులపై విచారణ చేసిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.కలిసికట్టుగా పనిచేసి పోలీసుల పనితీరులో మార్పు తీసుకొస్తామని హోంమంత్రి అనిత అన్నారు. ప్రజలు ధైర్యంగా స్టేషన్‌కు వెళ్లి బాధలు చెప్పుకునేలా భరోసా ఇవ్వాలని సూచించారు. మహిళల మిస్సింగ్ కేసులపై దర్యాప్తు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ భద్రతగా, భరోసాగా ఉండేలా చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థను నాశనం చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులొచ్చినప్పటికీ పోలీసు అకాడమీ నిర్మాణాలు చేయలేదని విమర్శించారు. నేటికి విశాఖ జిల్లాలో ఒక పీఎస్ రేకుల షెడ్డులోనే నడుస్తోందని తెలిపారు. విశాఖలో సీపీ కార్యాలయం తాకట్టులో ఉందన్నారు. ఇంకా కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు తాకట్టులో ఉన్నాయని చెప్పారు. ఎస్కార్ట్ వాహనాలు కూడా పనిచేయట్లేదని ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్నారు. చాలాచోట్ల సీసీ కెమెరాలు, ప్రింట్ స్కానర్లు పనిచేస్తలేవని అన్నారు.వైసీపీ ప్రభుత్వంలో ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు.హోంశాఖకు ఎన్ని నిధులు అవసరమో నివేదిక సిద్ధం చేశామని హోంమంత్రి అనిత తెలిపారు. ప్రాధాన్యత ప్రకారం కేటాయిస్తూ ప్రణాళికలు అమలు చేస్తామని తెలిపారు. రిక్రూట్‌మెంట్ జరగాలని.. నిధుల కేటాయింపుతో అన్నీ చేస్తామని చెప్పారు.

## రాజ్యాంగంపై జరిగిన అతిపెద్ద దాడి ఎమర్జెన్సీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



దేశంలో 1975లో విధించిన ఎమర్జెన్సీపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకామెంట్ చేశారు. ఉభయసభలను ఉద్దేశించి ఆమె ఇవాళ పార్లమెంట్‌లో మాట్లాడారు. రాజ్యాంగంపై జరిగిన అతిపెద్ద దాడి ఎమర్జెన్సీ అని ఆమె అన్నారు. భారత రాజ్యాంగంపై అదో మచ్చలా మిగిలిపోయిందన్నారు. ఇదే అంశాన్ని ఉప రాష్ట్రపతి జగదీప్ ధంకర్ కూడా అన్నారు. ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగంపై దాడి చేశారని ధంకర్ పేర్కొన్నారు. ఎమర్జెన్సీ విషయంలో బీజేపీ, విపక్షాల మధ్య చాన్నాళ్లుగా వాగ్వాదం జరుగుతున్న విషయం తెలిసిందే.ఎమర్జెన్సీ విధించడం వల్ల దేశంలో ఎటువంటి అనర్థాలు జరిగాయో ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రులు ఇటీవల ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. మరో వైపు దేశంలో గత పదేళ్ల నుంచి అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని కాంగ్రెస్‌తో పాటు విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. భారత్‌ను అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆమె పేర్కొన్నారు. అన్ని రంగాల్లో భారత్ శరవేగంగా ఆత్మనిర్భర్ దిశగా వృద్ధి చెందుతోందన్నారు. పేపర్ లీకేజీ లాంటి విషయాల్లో దర్యాప్తు చేపట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## ముంబయి నగరాన్ని సాయం కోరిన రతన్ టాటా.. ఆయనకు ఏం కావాలంటే



వ్యాపార రంగంలో రతన్ టాటాకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఎన్నో మంచి పనులు చేస్తూ ఉంటారు. ఎందరికో సాయం చేస్తారు. అలాంటి వ్యక్తి ముంబయి నగరాన్ని సాయం కోరారు.అయితే ఈ విషయం తెలిసి చాలా మంది షాక్ అయ్యారు. కానీ ఆయన సాయం కోరింది ఓ శునకం కోసం. రతన్ టాటా ముంబైలోని ఆసుపత్రిలో చేరిన ఏడు నెలల శునకం కోసం రక్తదాతను కోరుతూ ప్రత్యేక పోస్ట్ చేశారు.ముంబైలోని తన స్మాల్ యానిమల్ హాస్పిటల్లో చేరిన కుక్కకు రక్త దాతను కనుగొనడంలో సహాయం చేయాలని రతన్ టాటా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రజలను కోరారు. ఆ శునకం అవసరాలకు సంబంధించిన వివరాలను తన పోస్ట్‌లో పంచుకున్నారు. తన అభ్యర్థనకు సహాయం చేయాల్సిందిగా ముంబైని కోరారు.రక్తహీనతతో చేరిన 7 నెలల కుక్కకు తమ జంతు ఆసుపత్రి వైద్య సిబ్బందికి రక్తం అవసరమని చెప్పారు. దాత కుక్కకు అర్హత ప్రమాణాలను కూడా చెప్పారు. దీంతో రక్తం అవసరమైన జంతువు ఫోటోతో షేర్ చేసిన రతన్ టాటా బ్లడ్ కావాలని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. 'ముంబై, నాకు మీ సహాయం కావాలి' అనే ఇన్స్టాగ్రామ్ స్టోరీలోని అదే ఫోటోను షేర్ చేశారు.కొన్ని గంటల క్రితం షేర్ చేసిన ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. ఇప్పటికే 5 లక్షలకు పైగా లైక్స్ వచ్చాయి. వేల సంఖ్యలో ప్రజల నుంచి బోలెడన్ని కామెంట్లు వచ్చాయి.'కుక్కలకు సాయం చేయాలంటూ ఓ బిలియనీర్ రిక్వెస్ట్ పోస్టులు పెట్టడాన్ని ఊహించుకోండి' అంటూ ఓ వ్యక్తి కామెంట్ చేశాడు.'మోస్ట్ డౌన్ టు ఎర్త్ బిజినెస్ మ్యాన్' అని మరో వ్యక్తి చెప్పుకొచ్చాడు. 'రతన్ టాటా సార్ చేయగలిగితే, మేమెందుకు చేయలేం?' అని మరొకరు రాశారు.ఆపదలో ఉన్న కుక్కకు సహాయం చేయడానికి రతన్ టాటా సోషల్ మీడియాను ఉపయోగించడం ఇదే మొదటిసారి కాదు. ఇంతకుముందు ఓ శునకాన్ని దాని యజమానులతో తిరిగి కలపడానికి ఇన్‌స్టాగ్రామ్ ఉపయోగించారు.'ముంబైలోని సియోన్ ఆసుపత్రిలో గత రాత్రి వదిలేసిన/ పోగొట్టుకున్న కుక్కను నా కార్యాలయం చూసింది. ఒకవేళ మీరు దాని సంరక్షకులు అయితే లేదా ఏవైనా ఆధారాలు ఉన్నట్లయితే, కొన్ని ఆధారాలతో దయచేసి ఇమెయిల్ చేయండి. అప్పటి వరకు కుక్క మా సంరక్షణలో ఉంటుంది. గాయాలకు చికిత్స పొందుతుంది..' అని గత సంవత్సరం పోస్ట్ చేశారు రతన్ టాటా.టాటా ట్రస్ట్ నిర్వహించే స్మాల్ యానిమల్ హాస్పిటల్ పిల్లులు, కుక్కలకు పశువైద్య కేంద్రం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ ఆసుపత్రి ఎన్నో కేసులను పరిష్కరించింది. చికిత్స చేయడానికి వివిధ విభాగాలకు చెందిన నిపుణులతో కలిసి పనిచేస్తుంది.

## ఉపవాసంతో క్యాన్సర్‌కి చెక్!



వారానికి రెండుసార్లు ఉపవాసంతో ఆరోగ్యంగా ఉండటమే కాదు క్యాన్సర్‌కు చెక్ పెట్టవచ్చని కొత్త అధ్యయనంలో తేలింది.ఉపవాసం వల్ల శరీరంలోని క్యాన్సర్ కణాలను ఎదుర్కోవడానికి అవసరమైన రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో సహాయపడుతుందని వెల్లడైంది.వాస్తవానికి ఉపవాసంతో బరువు తగ్గడం, మెరుగైన ప్రేగు ఆరోగ్యం, గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇక వారానికి రెండు రోజులు ఉపవాసం చేస్తే క్యాన్సర్ కణాలకు వ్యతిరేకంగా పోరాడటానికి సహాయపడుతుందని పరిశోధకుల బృందం తెలిపింది. న్యూయార్క్‌లోని మెమోరియల్ స్లోన్ కెట్టెరింగ్ క్యాన్సర్ సెంటర్ చేసిన పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది.ఎలుకలపై ఈ అధ్యయనం నిర్వహించారు. వారానికి రెండుసార్లు ఉపవాసం పాటించడం వల్ల శరీరంలోని క్యాన్సర్ కణాలను ఎదుర్కోవడానికి రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో సహాయపడుతుందని తేలింది. ఉపవాసంతో బరువు తగ్గడమే కాదు ఆరోగ్యంగా ఉండవచ్చని తేలిందని ఆ స్టడీ సభ్యులు తెలిపారు..వాస్తవానికి ఉపవాసంతో బరువు తగ్గడం, మెరుగైన ప్రేగు ఆరోగ్యం, గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇక వారానికి రెండు రోజులు ఉపవాసం చేస్తే క్యాన్సర్ కణాలకు వ్యతిరేకంగా పోరాడటానికి సహాయపడుతుందని పరిశోధకుల బృందం తెలిపింది. న్యూయార్క్‌లోని మెమోరియల్ స్లోన్ కెట్టెరింగ్ క్యాన్సర్ సెంటర్ చేసిన పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది.ఎలుకలపై

# కాంగ్రెస్ పార్టీలో ఫిరాయింపు లొల్లి
# అధిష్ఠానానికి తలనొప్పిగా రేవంత్‌రెడ్డి తీరు

### పాంచ్‌న్యాయ్ సూత్రాలకు విరుద్ధమంటూ సొంత పార్టీ నేతల నుంచే విమర్శలు

### ఢిల్లీని తాకిన తెలంగాణ పంచాయితీ

### హిమాచల్‌ప్రదేశ్‌లో లో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతి




కాంగ్రెస్ పార్టీలో ఫిరాయింపుల చిచ్చు రగులుకున్నది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలు అధిష్ఠానానికి పెద్ద తలనొప్పిగా మారాయి. తెలంగాణలో ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న తీరు కాంగ్రెస్ ప్రకటించిన పాంచ్‌న్యాయ్ సిద్ధాంతాలకు విరుద్ధంగా ఉండటంతో ఆ పార్టీ చిత్తశుద్ధిపైనే అనుమానాలు కలుగుతున్నాయి.తెలంగాణలో జరుగుతున్న ఫిరాయింపులు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతానికి, పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చెప్పినదానికి వ్యతిరేకంగా ఉండటంతో ఇంటా బయటా ఇరకాటాన్ని సృష్టిస్తున్నాయి. దీంతో టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్ల అధిష్ఠానం ఆగ్రహంగా ఉన్నట్టు సమాచారం. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న రేవంత్‌రెడ్డి చర్యలు పాంచ్‌న్యాయ్ సిద్ధాంతానికి, పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ చెప్పిన దానికి వ్యతిరేకంగా ఉన్నాయంటూ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి వ్యక్తంచేసిన ధర్మాగ్రహంలో న్యాయం ఉన్నదని పార్టీ పెద్దలు ఏకీభవిస్తున్నారు.జీవన్‌రెడ్డితో స్వయంగా మాట్లాడటానికి పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ ఢిల్లీకి ఆహ్వానించడం తెలంగాణ కాంగ్రెస్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్నది. రేవంత్‌రెడ్డి తన సొంత ఎజెండాతో స్వీయ ప్రయోజనాల కోసం పార్టీ ప్రయోజనాలను పణంగా పెడితే, భవిష్యత్తులో పార్టీ పరిస్థితి ఏమిటని కాంగ్రెస్ అధిష్ఠానం ఆందోళన చెందుతున్నది.ఫిరాయింపులపై ఎందుకీ లొల్లి?తెలంగాణలో ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీ ఉన్నప్పటికీ, అవసరం లేకున్నా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకోవడం, పార్టీ కోసం మొదటినుంచీ కష్టపడిన వారిని పక్కనపెట్టడం, సీనియర్లను సైడ్‌లైన్‌చేయడం, పాంచ్‌న్యాయ్‌కు వ్యతిరేకంగా ఫిరాయింపులను ప్రోత్సహించడం, పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల ప్రచారంలో చెప్పిన దానికి విరుద్ధంగా ఎమ్మెల్యేలను చేర్చుకోవడం, ఒక పార్టీలో గెలిచి మరొక పార్టీలో చేరడాన్ని గతంలో తీవ్రంగా ఎండగట్టిన పీసీసీ అధినేత రేవంత్‌రెడ్డి ఇప్పుడు స్వయంగా ఇందుకు ఒడిగట్టడం వంటి పరిణామాలు కాంగ్రెస్ పార్టీలో చిచ్చు రగిలించాయి. దీంతో పాత కాంగ్రెస్ నేతలకు, కొత్తగా చేరిన వారికి మధ్య అగాథం ఏర్పడుతున్నది.పార్టీలో మునుపెన్నడూ లేనివిధంగా సీనియర్లు, జూనియర్లు, పాతవారు, కొత్తవారు అనే వివాదం ముదురుతున్నది. పార్టీలో మొదటినుంచీ ఉంటూ, పార్టీ అధికారంలో లేనప్పుడు సైతం కష్టనష్టాలను ఓర్చుకుంటూ పనిచేసిన నాయకుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో అధికారం అతి చేరువకు వచ్చి అందకుండా పోవడం నుంచి ఇంకా తేరుకోకముందే, తెలంగాణలో రేగిన ఫిరాయింపుల చిచ్చు తలనొప్పిగా మారడంతో కాంగ్రెస్ అధిష్ఠానం ఆగ్రహంగా ఉన్నట్టు ఢిల్లీలో మకాం వేసిన ఆ పార్టీ ముఖ్య నాయకుడు ఒకరు వ్యాఖ్యానించారు.కర్ణాటకలో ఈ పరిస్థితి ఎందుకు లేదు?దక్షిణాదిలో కాంగ్రెస్ పార్టీ కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మాత్రమే అధికారంలో ఉన్నది. తెలంగాణలో మాదిరిగా కాకుండా కర్ణాటకలో అధికార కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులకు దూరంగా ఉంటున్నది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చుతామని బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలు హెచ్చరించిన కారణంగానే తమ సంఖ్యాబలం పెంచుకుంటున్నట్టు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్తున్నారు. నిజానికి ఇలాంటి ప్రమాదం కర్ణాటకలో సైతం ఉన్నది. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చుతామని బీజేపీ నేతలు మొదటినుంచీ హెచ్చరిస్తూనే ఉన్నారు. పైగా అక్కడ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చిన చరిత్ర కూడా బీజేపీకి ఉన్నది. కానీ, తెలంగాణ రాష్ట్రంలో అలాంటి చరిత్ర లేదు. ప్రభుత్వాన్ని కూల్చుతారేమోనన్న సాకుతో ఫిరాయింపులను సీఎం రేవంత్‌రెడ్డి సమర్థించుకోవడం హాస్యాస్పదం అనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలుకాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలను అమలుచేస్తున్నది. ఒకవైపు తమ పార్టీ ఫిరాయింపులకు వ్యతిరేకం అంటూనే మరోవైపు తెలంగాణలో వాటిని ప్రోత్సహిస్తున్నది. తాము ఫిరాయింపులకు వ్యతిరేకమని పార్లమెంట్ ఎన్నికల మ్యానిఫెస్టోలోని పాంచ్‌న్యాయ్‌లో స్పష్టం చేసింది. తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే పార్టీ ఫిరాయింపులపై ఉక్కుపాదం మోపుతామని ఎన్నికల ప్రచార సభల్లో రాహుల్‌గాంధీ పదే పదే వ్యాఖ్యానించారు. కానీ, తాము అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం ప్రతిపక్ష బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకోవడం కాంగ్రెస్ చెప్తున్న, ఆచరిస్తున్నదానికి పొంతనలేదని నిరూపిస్తున్నది.హిమాచల్‌ప్రదేశ్‌లో అనర్హత.. ఇక్కడ వర్తించదా?హిమాచల్‌ప్రదేశ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు పార్టీ విప్‌కు వ్యతిరేకంగా రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేశారు. దీంతో అక్కడ కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేయగానే స్పీకర్ ఆ ఆరుగురిపై అనర్హత వేటు వేశారు. దీనిని సవాల్ చేస్తూ విప్‌ను ధిక్కరించిన ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించగా, స్టే ఇవ్వడానికి నిరాకరించింది. అదే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్‌కు చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్న నేపథ్యంలో వారిపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు.హర్యానాలోనూ అదే తంతుకాంగ్రెస్ రెండు నాలుకల ధోరణికి హర్యానా ఉదంతం మరో ఉదాహరణ. అక్కడి కాంగ్రెస్ ఎమ్మెల్యే కిరణ్‌చౌదరి ఇటీవల బీజేపీలో చేరారు. దీంతో అక్కడి కాంగ్రెస్ పార్టీ నేతలు పెడబొబ్బలు పెడుతున్నారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ సెక్షన్ 2(1)(ఏ) ప్రకారం సదరు ఎమ్మెల్యేపై అనర్హత వేటు వేయాలని కోరుతూ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేకు ఆ పదవిలో కొనసాగే అర్హత లేదని స్పీకర్‌ను కోరుతున్నారు. మరి జాతీయ పార్టీ కాంగ్రెస్ పార్టీకి ఒక విధానం, సిద్ధాంతం అంటూ ఉండదా? ఒక్కో రాష్ట్రానికి ఒక్కో రకమైన వైఖరి ఉంటుందా? దీనికి ఆ పార్టీ ఏం సమాధానం చెప్తుందని ప్రజాస్వామికవాదులు ప్రశ్నిస్తున్నారు.

# హైదరాబాద్ విజయవాడ హైవే విస్తరణకు గ్రీన్ సిగ్నల్



హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి విస్తరణకు పనులకు అడ్డంకులు తొలగనున్నాయి. హైవేపై టోల్ వసూలు బాధ్యత నుంచి జీఎమ్మార్ సంస్థ వైదొలగనుంది. ఆ మేరకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్ఏఐ), జీఎమ్మార్ మధ్య ఒప్పందం కుదిరింది.నూతన గుత్తేదారు ఎంపికయ్యే వరకు, జులై ఒకటి నుంచి ఎన్‌హెచ్ఏఐనే టోల్ వసూలు చేస్తుంది.మొదట్లో రెండు వరుసల్లో ఉన్న హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని బీవోటీ పద్ధతిన విస్తరించడానికి 2010లో అప్పటి యూపీఏ ప్రభుత్వం టెండరు పిలిచింది. జీఎమ్మార్ సంస్థ రూ.1740 కోట్లకు టెండర్ వేసి, పనులను స్వంతం చేసుకుంది. యాదాద్రి - భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం నుంచి ఏపీలోని నందిగామ వరకు 181.50 కిలోమీటర్ల పొడవున రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించింది. 2012 డిసెంబరులో పనులను పూర్తి చేసి, తెలంగాణలో పంతంగి, కొర్లపహాడ్, ఏపీలో చిల్లకల్లు వద్ద టోల్ ప్లాజాలను నిర్వహిస్తోంది. 2025 జూన్‌తో టోల్ వసూళ్ల గడువు ముగుస్తోంది. అయితే, ఈలోపే జీఎమ్మార్ నుంచి హైవే నిర్వహణను తీసుకోవాలని ఎన్‌హెచ్ఏఐ నిర్ణయించడం గమనార్హం.హైవే విస్తరణకు భూసేకరణ చేస్తున్నప్పుడే ఆరు వరుసల నిర్మాణానికి సరిపడా భూమిని సేకరించారు. నాడు టెండరు దక్కించుకున్న జీఎమ్మార్ సంస్థే హైవేను 2024 వరకు ఆరు వరుసల్లో విస్తరించాలనేది ఒప్పందం. కానీ.. తెలుగు రాష్ట్రాల విభజనతో తమకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని జీఎమ్మార్ కోర్టును ఆశ్రయించింది. "అప్పట్లో రవాణా వాహనాలు ముఖ్యంగా ఇసుక కోసం లారీలు ఏపీకి భారీగా వెళ్లేవి. తెలంగాణ ఏర్పాటయ్యాక వాటి సంఖ్య గణనీయంగా తగ్గింది. దాంతో రోజుకు రూ.20 లక్షల చొప్పున నెలకు రూ.6 కోట్ల వరకు నష్టం వాటిల్లుతోంది" అని పేర్కొంది. ఈ కారణంగా విస్తరణ ఆగిపోయింది. జీఎమ్మార్, ఎన్‌హెచ్ఏఐల మధ్య అనేక చర్చల అనంతరం... గడువు కన్నా ముందే టోల్ వసూలు బాధ్యత నుంచి వైదొలగేందుకు జీఎమ్మార్ అంగీకరించింది. దాంతో ఆ సంస్థకు నష్టపరిహారం చెల్లించేందుకు ఎన్‌హెచ్ఏఐ ఒప్పుకొంది. ఎంత, ఎప్పటిలోగా చెల్లిస్తుందనే సమాచారం బహిర్గతం కానప్పటికీ రెండు దఫాలుగా ఇచ్చే అవకాశమున్నట్లు సమాచారం.ఎన్‌హెచ్ఏఐ పర్యవేక్షణలో మూడు నెలలపాటు తాత్కాలిక ప్రాతిపదికన టోల్ వసూలుకు రెండు ఏజెన్సీలను ఎంపిక చేసింది. పంతంగి, కొర్లపహాడ్‌లలో టోల్ వసూలు బాధ్యతను స్కైల్యాబ్ ఇన్‌ఫ్రాకు అప్పగించింది. చిల్లకల్లులో వసూలు బాధ్యతను కోరల్ ఇన్‌ఫ్రా సంస్థలు దక్కించుకున్నాయి.

## పింఛన్ల పంపిణీపై మార్గదర్శకాలు విడుదల, పెన్షన్లు ఎలా పంపిణీ చేస్తారంటే



ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం పింఛన్లపంపిణీకు సంబంధించి విధీ విధానాలు నిర్ణయించింది. రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీని వాలంటీర్ల వ్యవస్థతో కాకుండా సచివాలయ సిబ్బందితో చేపట్టనుంది.కొంతమందికి మాత్రం నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేయనుంది.ఏపీలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. కానీ జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆ వ్యవస్థను పక్కన పెట్టవచ్చని తెలుస్తోంది. పెన్షన్ల పంపిణీపై మార్గదర్శకాలు జారీ చేసింది. వాలంటీర్లతో కాకుండా సచివాలయ సిబ్బందితో పింఛన్ల పంపిణీ చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వృద్ధాప్య, వితంతు, చేనేత, కల్లుగీత కార్మికులు, మత్స్యకార, ఒంటరి మహిళలు, చెప్పులు కుట్టేవృత్తివారు, ట్రాన్స్‌జెండర్లు, ఏఆర్టీ, డప్పు కళాకారులలకు పెన్షన్ 3 వేల నుంచి 4 వేలకు పెంచింది ప్రభుత్వం. ఇక దివ్యాంగులు, కుష్టురోగులకు 3 వేల నుంచి 6 వేలు చేశారు. పూర్తిగా వైకల్యమున్నవారికి 5 వేల నుంచి 15 వేలు, తీవ్ర వ్యాధులు, కిడ్నీ, లివర్, గుండె బైపాస్ , డయాలసిస్ రోగులకు 5 వేల నుంచి 10 వేలు చేశారు.కొత్త పెన్షన్ ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తున్నందున జూలై 1న ఒక్కొక్కరు 7 వేల రూపాయలు అందుకుంటారు. ఆ తరువాత ప్రతి నెలా 4 వేల రూపాయలుంటుంది. ఒక్కొక్క సచివాలయం ఉద్యోగి 50 మందికి పింఛన్ పంపిణీ చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు కలెక్టర్లు ఇతర అధికారులు ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు, మంత్రులు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.ఇక దివ్యాంగులు, హెచ్ఐవీ బాధితులకు మాత్రమే నేరుగా బ్యాంకు ఖాతాల్లో పింఛను మొత్తం జమ చేయనున్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ఉదయం 6 గంటలకు ప్రారంభించి రెండ్రోజుల్లో మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం సూచించింది. పింఛన్ల

## టి నుంచి అమల్లోకి వచ్చిన టెలికాం చట్టం..

కొత్త టెలికాం చట్టం 2023 నేటి నుంచి అంటే జూన్ 26 నుంచి అమల్లోకి వస్తోంది. చట్టంలోని సెక్షన్లు 1, 2, 10 నుండి 30, 42 నుండి 44, 46, 47, 50 నుండి 58, 61, 62 వరకు నిబంధనలు కూడా నేటి నుండి అమల్లోకి వస్తాయి.కొత్త టెలికాం చట్టం ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం (1885), ఇండియన్ వైర్‌లెస్ టెలిగ్రాఫ్ చట్టం (1933) వంటి ప్రస్తుత చట్టాలను భర్తీ చేస్తుంది.కొత్త టెలికాం చట్టం అత్యవసర సమయంలో ఏదైనా టెలికాం సేవలు లేదా నెట్‌వర్క్‌ని నియంత్రించడానికి ప్రభుత్వాన్ని అనుమతిస్తుంది. భద్రత, పబ్లిక్ ఆర్డర్ లేదా నేరాల నివారణ కోసం ప్రభుత్వాలు టెలికమ్యూనికేషన్ సేవలపై నియంత్రణను కూడా తీసుకోవచ్చు.ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. భద్రత, పబ్లిక్ ఆర్డర్ లేదా నేరాల నివారణ వంటి కారణాలతో టెలికాం సేవలను ప్రభుత్వం నియంత్రించవచ్చు. ఇది కాకుండా, సిమ్ కార్డులకు సంబంధించి కూడా ఈ చట్టంలో కఠినమైన నిబంధనలు చేసింది.టెలికాం చట్టం 2023 గురించి మాట్లాడితే.. ఇది చాలా కఠినమైన నిబంధనలను కలిగి ఉంది. ఈ చట్టంలో నకిలీ సిమ్ కార్డుల జారీని నిషేధించే నిబంధన ఉంది. ఒక గుర్తింపు కార్డుపై 9 కంటే ఎక్కువ సిమ్ కార్డులు కలిగి ఉంటే రూ.50,000 జరిమానా ఉంటుంది. మీరు అదే పనిని రెండవసారి చేస్తే, మీకు 2 లక్షల రూపాయల వరకు జరిమానా విధించవచ్చు.సిమ్‌ను విక్రయించడానికి బయోమెట్రిక్ డేటా తీసుకుంటారు. ఆ తర్వాత మాత్రమే సిమ్ జారీ అవుతుంది. ఈ బిల్లు ప్రకారం నకిలీ సిమ్ కార్డులు అమ్మినా, కొనుగోలు చేసినా, వాడినా మూడేళ్ల జైలు శిక్ష లేదా రూ.50 లక్షల వరకు జరిమానా విధించే నిబంధన ఉంది. ఏ రకమైన సిమ్ కార్డ్ మోసానికి అయినా మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా విధిస్తారు.జాతీయ భద్రతా సమస్యలను పరిగణనలోకి తీసుకుంటే, టెలికాం కంపెనీలు తమ ఫోన్‌లను ప్రభుత్వం గుర్తించిన విశ్వసనీయ వనరుల నుండి మాత్రమే కొనుగోలు చేయాలి. ప్రచార సందేశాలను పంపడానికి వినియోగదారుల ముందస్తు సమ్మతి అవసరం. టెలికాం నెట్‌వర్క్ డేటాను యాక్సెస్ చేయడం, అనుమతి లేకుండా కాల్‌లను ట్యాప్ చేయడం లేదా రికార్డ్ చేయడం కూడా నేరంగా పరిగణించబడుతుంది. దీని వల్ల 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 2 కోట్ల రూపాయల వరకు జరిమానా విధించవచ్చు.టెలికాం కంపెనీలు వినియోగదారులకు ఎవను నమోదు చేసుకోవడానికి ఒక ఎంపికను ఇవ్వాలి. తరచుగా ఇబ్బంది కలిగించే ఫోన్ కాల్‌ల గురించి కూడా వినియోగదారులు ఇప్పుడు ఫిర్యాదు చేయవచ్చు. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటారు.

# రెమిటెన్స్‌లో భారత్ దూకుడు.. దేశంలోకి లోకి 107 బిలియన్ డాలర్లు

## 2023-24లో 107 బిలియన్ డాలర్లు..



రెమిటెన్స్‌లు ఆకట్టుకోవడంలో భారత్ దూసుకుపోతున్నది. గడిచిన ఆర్థిక సంవత్సరంలోనూ భారత్‌లోకి 107 బిలియన్ డాలర్ల రెమిటెన్స్‌లు వచ్చాయి. వరుసగా 100 బిలియన్ డాలర్ల మార్క్‌ను అధిగమించడం ఇది రెండోసారి. విదేశాల్లో విధులు నిర్వహిస్తున్నవారు తమ సంపదను తమ కుటుంబీలకు పంపడాన్ని రెమిటెన్స్‌గా వ్యవహరిస్తారు.గడిచిన ఆర్థిక సంవత్సరంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, పోర్ట్‌ఫోలియో ఇన్వెస్ట్‌మెంట్లు కలుపుకొని వచ్చిన 54 బిలియన్ డాలర్ల కంటే రెమిటెన్స్‌లు రెండు రెట్లు అధికం. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో 119 మిలియన్ డాలర్లు వచ్చాయి. భారత్‌కు వచ్చిన రెమిటెన్స్‌లో 23 శాతంతో అమెరికా తొలిస్థానంలో నిలువగా, ఆ తర్వాతి స్థానాల్లో గల్ఫ్ దేశాలు ఉన్నాయి.

# రమ్యకృష్ణ మృతి.. ప్రగాఢ సంతాపం తెలిపిన సీఎం చంద్రబాబు



గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండల టీడీపీ మహిళా నేత మండవ రమ్యకృష్ణ నేడు తెల్లవారుజామున మృతిచెందారు. ఆమె షిర్డీ నుంచి గన్నవరం వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయారు.కాగా రమ్యకృష్ణ మృతిపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. రమ్యకృష్ణ మరణం బాధాకరమని ఆయన సంతాపం తెలియజేశారు. తన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. గత ప్రభుత్వ దమణకాండను రమ్యకృష్ణ ధైర్యంగా ఎదుర్కొన్నారని తెలిపారు.వైసీపీ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులతో ఆమె కొన్ని రోజుల పాటు అజ్ఞాతంలో ఉన్నారని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేశారు. కాగా ఆమె కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. రమ్యకృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె కుటుంబ సభ్యులకు చంద్రబాబు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పట్టాలు తప్పి నదిలో పడిపోయిన రైలు బోగీలు 70 మందికి గాయాలు



రష్యా లో రైలు ప్రమాదం చోటు చేసుకుంది. ఫార్ నార్త్‌లో ఓ ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పి నదిలో పడిపోయింది. ఈ ఘటనలో సుమారు 70 మంది ప్రయాణికులు గాయపడ్డారు.స్థానిక మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం.. రైలు వోర్కుటా నగరం నుంచి ఆర్కిటిక్ సర్కిల్ మీదుగా.. దేశంలోని దక్షిణాన నల్ల సముద్రంలోని నోవోరోసిస్క్ నౌకాశ్రయానికి వెళ్తోంది. కోమి రిపబ్లిక్‌లోని ఇంటా అనే చిన్న పట్టణం సమీపంలోకి రాగానే రైలు పట్టాలు తప్పింది. దీంతో తొమ్మిది బోగీలు కోమి నదిలోకి పడిపోయాయి. ఆ సమయంలో ట్రైన్‌లో 215 మంది ప్రయాణికులు ఉన్నారు. వారిలో 70 మంది గాయపడినట్లు తెలిసింది. క్షతగాత్రుల్లో ఏడుగురికి తీవ్రమైన గాయాలైనట్లు స్థానిక మీడియా నివేదించింది.అయితే, ప్రమాద సమయంలో నదిలో నీటి ప్రవాహం తక్కువగా ఉండటంతో పెను ప్రమాదం తప్పిందని పేర్కొంది. రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. కోమి (%ఖశీఎఱ%) రీజియన్‌లో ఇటీవలే కురిసిన వర్షాలకు సంభవించిన వరదల కారణంగా రైలు పట్టాలు దెబ్బతిన్నాయని తెలిపింది. తాజా ప్రమాదానికి కారణమిదేనని ప్రాథమిక విచారణలో తేలినట్లు రష్యా మీడియా నివేదించింది. ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.

# ఐపీవో బంపర్ లిస్టింగ్ అడుగుపెట్టగానే ఒక్కో షేరుపై రూ.100 లాభం.. మీరూ కొన్నారా?




దేశీయ స్టాక్ మార్కెట్లలో నేడు ప్రవేశించిన రెండవ ఐపీవో సైతం ఇన్వెస్టర్లకు సూపర్ లాభాలను అందించింది. ఎస్ఎమ్ఈ కేటగిరీలో వచ్చిన ఐపీవో ఇన్వెస్టర్లపై డబ్బుల వర్షం కురిపిస్తోంది.ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్నది విన్నీ ఇమ్మిగ్రేషన్ అండ్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ కంపెనీ ఐపీవో గురించే. కంపెనీ ఐపీవో దలాల్ స్ట్రీట్‌లో బలమైన జాబితాను నమోదు చేసింది. ఈ క్రమంలో ఎన్ఎస్ఈ బీఎస్ఈలో ఒక్కో షేరు ధర రూ.240 వద్ద అడుగుపెట్టాయి. వాస్తవానికి కంపెనీ ఐపీవో ఇష్యూ సమయంలో ఒక్కో షేరును రూ.140కి విక్రయించింది. ఈ క్రమంలో కంపెనీ షేర్లు మార్కెట్లోకి ఇష్యూ ధర కంటే 71.4 శాతం ప్రీమియం ధరకు బంపర్ జాబితాను నమోదు చేశాయి. లిస్టింగ్ తర్వాత ఇంట్రాడేలో షేర్ ధర గరిష్ఠంగా రూ.250 స్థాయికి చేరుకుంది.రిటైల్ ఇన్వెస్టర్ల కోసం జూన్ 20న ప్రారంభమైన ఐపీవో జూన్ 24న ముగిసింది. ఈ క్రమంలో ఒక్కో షేరు ధరను రూ.140 వద్ద విక్రయించిన సంగతి తెలిసిందే. పెట్టుబడిదారులు పాల్గొనేందుకు లాట్ పరిమాణాన్ని 1000 షేర్లుగా నిర్ణయించగా ఐపీవోలో పాల్గొనేందుకు రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.1.40 లక్షలు పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. అలాగే కంపెనీ తాజా ఐపీవో ద్వారా ఏకంగా రూ.9.13 కోట్లను విజయవంతంగా నేడు సమీకరించింది. దీని కోసం 6.52 లక్షల తాజా ఈక్విటీ షేర్లను మార్కెట్లో విక్రయించింది.కంపెనీ వ్యాపారాన్ని పరిశీలిస్తే.. వీసా గైడెన్స్, ఇమ్మిగ్రేషన్ ప్రక్రియలో సహాయం డాక్యుమెంటేషన్ సేవలను అందిస్తోంది. ఈ క్రమంలో భాషా నైపుణ్య పరీక్ష కోసం శిక్షణ సైతం అందిస్తుంది. కంపెనీకి ప్రస్తుతం దేశంలో 12 వ్యూహాత్మక కార్యాలయాల నెట్‌వర్క్ కలిగి ఉంది. ఐపీవో ద్వారా సమీకరించిన మొత్తాన్ని కంపెనీ దేశంలో కొత్త కార్యాలయాల ఏర్పాటు, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, రుణాల చెల్లింపులు, బ్రాండింగ్ అండ్ అడ్వర్టైజింగ్, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలతో పాటు పబ్లిక్ ఇష్యూ ఖర్చుల కోసం వినియోగించాలని నిర్ణయించింది.

# ఎల్ కే అద్వానీకి అస్వస్థత.. ఢిల్లీ ఎయిమ్స్ లో బీజేపీ సీనియర్ నేత



బీజేపీ జాతీయ సీనియర్ నేత, రాజకీయ కురువృద్ధుడు, మాజీ ఉపప్రధాని ఎల్ కే అద్వానీ అస్వస్థతకు గురయ్యారు. బుధవారం ఆయన ఆరోగ్య పరిస్థితి బాగోకపోవడంతో ఢిల్లీలోని ఎయిమ్స్ లో చేర్పించి ట్రీట్ మెంట్ అందిస్తున్నారు.అద్వానీకి అస్వస్థత..దేశ రాజకీయాల్లోనే అత్యంత కురువృద్ధుడు, అపర చాణక్యుడు, మాజీ ఉప ప్రధాని, బీజేపీ సీనియర్ నేత లాల్ కృష్ణ అద్వానీ(ఎల్ కే అద్వానీ) అస్వస్థతకు గురయ్యారు. బుధవారం ఆయన ఆరోగ్య పరిస్థితి బాగోకపోవడంతో ఢిల్లీలోని ఎయిమ్స్ లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.అద్వానీ వయస్సు 96సంవత్సరాలు. డాక్టర్ల పర్యవేక్షణలో ఉన్న అద్వానీ హెల్త్ కండీషన్ ప్రస్తుతం నిలకడగానే ఉన్నట్లుగా తెలుస్తోంది. ఎయిమ్స్ లోని పాత ప్రైవేటు వార్డులో ఆయనికి ట్రీట్ మెంట్ అందిస్తున్నారు వైద్యులు. యూరాలజీ వైద్యులు ఎల్ కే అద్వానీకి ప్రత్యేక వైద్యసేవలు అందిస్తున్నారు.కమలనాథుల్లో కలవరం..అద్వానీ అస్వస్థతకు గురయ్యారనే వార్త కమలనాథుల్లో కలవరం మొదలైంది. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జ్ కావాలని సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. పలువురు బీజేపీ జాతీయ, రాష్ట్రాల నేతలు అద్వానీ ఆరోగ్య పరిస్థితి తెలిసి ఆందోళన చెందుతున్నారు.

# డిజిటల్ కార్పొరేషన్ పేరుతో మాయ ప్రపంచం

విలువలు గల నేత.. విశ్వసనీయ మేత

ఎన్నికల ఏడాదిలో ఔట్ సోర్సింగ్ వ్యయం రూ.2861 కోట్లు

2018-19తో పోల్చితే మూడు రెట్ల కంటే ఎక్కువ

డిజిటల్ కార్పొరేషన్ పేరుతో ఒక మాయా ప్రపంచాన్ని సృష్టించి...

ఔట్ సోర్సింగ్ పేరుతో అడ్డగోలు పనులు చేశారు.

ఏపీసీఎఫ్ఎస్ఎస్‌లో 400 మందిని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా కూర్చోబెట్టారు. వీరు చేసింది... అచ్చంగా వైసీపీ సేవ!



సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబ్ చానళ్లు, ఇన్‌స్టా పేజీల్లో అసభ్యకర పోస్టులు పెట్టే పేటీఎం బ్యాచ్ ఖర్చు మొత్తం కూడా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల బడ్జెట్ పద్దు నుంచే చేశారు.డిజిటల్ కార్పొరేషన్ పేరుతో జగన్ భారీ మాయవైసీపీ సోషల్ మీడియా ఖర్చు అందులోనేఐప్యాక్‌కు దోచి పెట్టిందీ ప్రజా ధనమేపేటీఎం బ్యాచ్‌కు పంచిందీ ఖజానా నుంచేఐ అండ్ పీఆర్‌లో స్కామ్ మూలాలు!విచారణ జరిపితే మొత్తం వెలుగులోకి‘విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్’ అని ఇప్పటికీ చక్కటి కబుర్లు చెబుతున్న జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఏం చేశారో తెలుసా... ఒకే ఒక్క ఏడాదిలో రూ.1800 కోట్లకుపైగా ప్రజాధనాన్ని తన ‘సోషల్ మీడియా’ ప్రచారానికి ఖర్చు పెట్టేశారు. సజ్జల భార్గవ్ రెడ్డి నేతృత్వంలో నడిచిన వైసీపీ సోషల్ మీడియా విభాగం... వైసీపీ ఎన్నికల వ్యూహకర్తగా పని చేసిన ‘ఐ ప్యాక్’ ఖర్చునూ జనంపైనే రుద్దేశారు. ‘ఏపీ డిజిటల్ కార్పొరేషన్’ పేరుతో ప్రభుత్వ సంస్థను ఏర్పాటు చేసి... ప్రజాధనాన్ని మళ్లించి, అదే డబ్బును తన సొంత పార్టీకి సేవ చేసిన సంస్థలకు కట్టబెట్టారు. ఇవీ.. ముఖ్యమంత్రిగా జగన్ పాటించిన విలువలు! ఇదీ... ఆయన విశ్వసనీయత! ఔట్ సోర్సింగ్ వ్యవస్థను జగన్ తన అక్రమాలకు వేదికగా మలుచుకున్నారు. చంద్రబాబు హయాంలో చివరి ఏడాది 2018-19లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతం ఖర్చు రూ.864కోట్లు. అదే జగన్ హయాంలో చివరి ఏడాది 2023-24లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతం ఖర్చు ఏకంగా రూ.2861 కోట్లకు చేరింది. అంటే... మూడింతలకు మించి పెరిగింది.నామమాత్రంగా పెంపు..!!11వ పీఆర్సీ కారణంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు నామమాత్రంగా పెరిగాయి. కొందరికి అసలు పెరగనేలేదు. మొత్తంగా వారి వేతనాలు రూ.864 కోట్ల నుంచి వెయ్యి కోట్లకు పెరిగినట్లు అంచనా! కానీ... 2023-24లో ఈ ఖర్చు రూ.2861 కోట్లకు పెరిగింది. ఆయా శాఖల్లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు భారీగా పెరిగారా అంటే అదీ లేదు. జగన్ హయాంలో కొత్తగా వచ్చింది ‘ఏపీ డిజిటల్ కార్పొరేషన్’ ఒక్కటే! దీన్ని ఫక్తు వైసీపీ ప్రచార సంస్థగా వాడుకున్నారు. వైసీపీ సోషల్ మీడియా, ఐప్యాక్‌తోపాటు ‘పేటీఎం బ్యాచ్’ పేమెంట్లన్నీ దీనిద్వారానే జరిగినట్లు అనుమానాలున్నాయి. ఫలితంగానే... 2023-24లో ఔట్ సోర్సింగ్ వేతనాల భారం పెరిగిందని అంచనా!మాయ లెక్కలు..డిజిటల్ మీడియా కార్పొరేషన్ అనేది మాయా ప్రపంచం! ఎంతమంది, ఎక్కడ ఏం పనిచేస్తున్నారో ఎవరికీ తెలియదు. లక్షల్లో జీతాలు తీసుకుంటున్నా ఆఫీసుకు రానివాళ్లు, భార్యాభర్తలు, వైసీపీ కేంద్ర కార్యాలయం దగ్గర బడ్డీ కొట్టు నడిపే వాళ్లూ ఇందులో ఉద్యోగులే! జగన్‌ను మళ్లీ అధికారంలోకి తెచ్చేందుకు విష వ్యూహాలు రచించిన ఐప్యాక్ సంస్థకు వందల కోట్లు చెల్లించారు. ఈ డబ్బంతా ప్రజలు కట్టిన పన్నుల నుంచి చెల్లించిన సొమ్మే. రెండేళ్ల క్రితం ఐప్యాక్ ఉద్యోగులందరినీ సజ్జల భార్గవ్ ఆఫీసుకు తరలించారు. వీరందరికీ ఔట్ సోర్సింగ్ పద్దు నుంచే జీతాలు చెల్లించారు. ఏపీసీఎఫఎస్ఎసలో(ఏపీ సెంటర్ ఫర్ ఫైనాన్సియల్ సిస్టమ్స్ అండ్ సర్వీసెస్) పేరిట మరో సంస్థను ఏర్పాటు చేశారు. అందులో... దాదాపు 400 మందిని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా కూర్చోబెట్టారు. భారీ జీతాలు! చేసే పనిమాత్రం... టీడీపీ, జనసేన నేతలు, సానుభూతిపరులపై అసభ్యకర పోస్టింగులు పెట్టడమే. ఇక సజ్జల భార్గవ్ తన సోషల్ మీడియా కార్యాలయాన్ని విజయవాడలోని స్కిల్ డెవలప్‌మెంట్ భవనంలో నిర్వహించారు. వందల కొద్దీ ఉద్యోగులను చేర్చుకున్నారు. వీరి జీతాలు ఖజానా నుంచే చెల్లించారు.అరెస్టైన వారికి అందలంజడ్జిలపై దూషణ కేసులో అరెస్టైన 11 మంది డిజిటల్ కార్పొరేషన్ ఉద్యోగులకు జగన్ ప్రభుత్వమే కోర్టు ఖర్చులు భరించింది. కేసుల నుంచి బయటకు వచ్చాక వారందరికీ ప్రమోషన్లు కల్పించి లక్షల్లో జీతం ఇచ్చింది. ఇందులో ఒక మహిళా ఉద్యోగిని ఏకంగా డిజిటల్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించి నెలకురూ.2.5 లక్షల జీతం ఇచ్చారు. ఇదంతా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పద్దు నుంచి వెళ్లినవే. అలాగే, ఏపీ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో కూడా వందల సంఖ్యలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించుకున్నారు. జగన్ హయాంలో ప్రభుత్వానికి ఉపయోగపడేలా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం ఒక్కటీ జరగలేదు. అప్పటికే ఉన్న వారందరినీ ఒక్క కార్పొరేషన్ పరిధిలోకి తీసుకొచ్చి దానికి ‘ఆప్కాస్’ అనే పేరు పెట్టారు. ఇందులో చాలా కార్పొరేషన్లలోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను, శానిటేషన్ వర్కర్లను చేర్చనేలేదు. టీడీపీ హయాంలో నియమితులై... రూ.40వేల కంటే ఎక్కువ జీతమున్న వారందరినీ తప్పించి సొంత మనుషులను కూర్చోబెట్టారు. ‘ఆప్కాస్’కు నిధులు విడుదల చేయలేదు. కానీ... డిజిటల్ కార్పొరేషన్‌తోపాటు వైసీపీ సేవచేసిన సంస్థలకు నిధులు గుమ్మరించారు. ఈ గుట్టంతా ఐ అండ్‌పీఆర్‌లో ఉందని, విచారణ చేస్తే బయటకు వస్తుందంటున్నారు.

# మూడు, నాలుగు రోజుల్లో భూముల ధరల పెంపు.. లాభనష్టాలు ఎవరికీ..?



మరో 45 రోజుల్లో రాష్ట్రంలో భూముల ధరలు పెరగనున్నాయి. అయితే.. ప్రభుత్వం పెంచే ధరలు ఎవరికి భారం కానున్నాయి? ఎవరికి లాభం చేకూరనుంది?అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. అటు అధికార వర్గాలు, ఇటు సివిల్ సొసైటీ, రియల్ ఎస్టేట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. బహిరంగ మార్కెట్‌లో రూ.కోటి పలికే భూముల మార్కెట్ విలువ రూ.10 లక్షలు కూడా లేదు. అంటే ఏకంగా 90 శాతం బ్లాక్ మనీగా చెలామణి అవుతున్నది. ఒక్కో దగ్గర ఇది రూ.20 లక్షల వరకు సైతం ఉంది. స్టాంప్ డ్యూటీ సగానికే చెల్లించడం ద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది.దాంతోపాటు నిజాయితీగా సంపాదించిన సొమ్ముతో కొనేవారికి ఇబ్బంది తప్పదు. రూ.కోటి వెచ్చించి కొనుగోలు చేస్తే బ్యాంకు నుంచి రుణం పొందేందుకు వెళ్తే సగం రావడం లేదు. భూమి విలువ పడిపోతుంది. ఇప్పుడు వచ్చిన చిక్కల్లా నగదు రూపంలో స్వీకరించే రియల్టర్లకు, చెల్లించే కొనుగోలుదారులకే.. వేతన జీవులు, జీఎస్టీతో బిజినెస్ చేసే వ్యాపారులకు ఎలాంటి సమస్యా లేదు. రిజిస్ట్రేషన్ విలువ పెరిగితే బహిరంగ మార్కెట్ విలువలు పెరిగే అవకాశం పెద్దగా లేదు. మార్కెట్ విలువల రివిజన్‌పై రియల్ ఎస్టేట్, డెవలపర్స్, రైతులు, ఉద్యోగుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. అన్ని వర్గాలు లీగల్ పేమెంట్ల ద్వారా వ్యాపారం సాగించడం లేదన్న వాదన ముందుకొస్తున్నది.ధరల పెంపు ద్వారా ప్రభుత్వానికి మాత్రం ఆదాయం రెట్టింపు కానుందని అధికార వర్గాల సమాచారం. మూడేండ్ల?క్రితం మార్కెట్ విలువలను పెంచారు. ఆ పెంచిన ధరలను 2021 జూలై 22 నుంచి అమల్లోకి తెచ్చారు. ఇప్పుడు మరోసారి వడ్డించేందుకు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నారు. మరో 15 రోజుల్లోనే రివైజ్డ్ రేట్లను ప్రజల ముందు పెట్టి అభ్యంతరాలను స్వీకరించనున్నారు. అయితే నాన్ అగ్రికల్చర్ ల్యాండ్స్ కంటే అగ్రికల్చర్ ల్యాండ్ రేట్లు భారీగా పెరగనున్నట్లు తెలిసింది.ఓపెన్ మార్కెట్‌తోనే క్రయవిక్రయాలురాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ, వ్యవసాయేతర ఆస్తుల విలువలను పెంచుతున్నప్పటికీ స్లాబ్?విధానాన్ని అనుసరించడం లేదు. వ్యవసాయ భూముల ఓపెన్ మార్కెట్, రిజిస్ట్రేషన్ వాల్యూస్‌కి మధ్య చాలా తేడా ఉన్నది. రూ.2.25 లక్షలు ధర ఉండే ఏరియాల్లోనూ రూ.25 లక్షల నుంచి రూ.50 లక్షలు పలుకుతున్నాయి. ఉదాహరణకు నల్లగొండ జిల్లా నాంపల్లిలో ఎకరం మార్కెట్ విలువ రూ.2.25 లక్షలు ఉండగా, అది ఓపెన్ మార్కెట్‌లో రూ.50 లక్షల దాకా నడుస్తున్నది. యాదాద్రి జిల్లా సంస్థాన్?నారాయణపురం మండలం రాచకొండలో రూ.4.50 లక్షలు ఉండగా రూ.50 లక్షల దాకా నడుస్తున్నది. ఇలా ఎక్కడ చూసినా మార్కెట్ విలువ కంటే పది నుంచి 15 రెట్ల వరకు అధికంగా ఉన్నది. రాష్ట్రవ్యాప్తంగా ఎకరం రూ.10 లక్షలకు ఎక్కడైనా దొరుకుతుందా? అంటే వెతకడం కష్టతరంగా మారింది. ఏ మారుమూల ప్రాంతాల్లోనైనా కనీసం రూ.20 లక్షలకు తక్కువగా లేనే లేదు. అయితే.. ఏటా లక్షలాది లావాదేవీలు జరుగుతున్నా ట్రాన్సాక్షన్ అమౌంట్‌లో పది శాతానికి కూడా స్టాంప్ డ్యూటీ కట్టడం లేదన్నది వాస్తవం. మిగతా సొమ్మంతా నగదు రూపంలోనో, ఇంకో రూపంలోనో అమ్మిన వ్యక్తికి అందుతున్నది.కాస్ట్లీ ఏరియాల్లోనూ.. 2021లో రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని గఫూర్‌నగర్, గుట్టలబేగంపేట, ఇజ్జత్‌నగర్, ఖాజాగూడ, ఖానామెట్, మాదాపూర్, రాయదుర్గ్‌పాన్?మక్తాల్లో ఎకరం ధర రూ.9.68 కోట్ల నుంచి రూ.12.58 కోట్లకు పెంచారు. అయినా ఐదు రెట్లు అదనంగా నడుస్తున్నది. గతంలో రంగారెడ్డి జిల్లా గండిపేట మండలంలోని కోకాపేటలో రూ.1.50 కోట్ల నుంచి రూ.1.95 కోట్లు, రూ.1.75 కోట్ల నుంచి రూ.2.28 కోట్లకు, పుప్పాలగూడలో రూ.2 కోట్ల నుంచి రూ.2.60 కోట్లకు, రూ.2.50 కోట్ల నుంచి రూ.3.25 కోట్లకు పరిమితం చేశారు. నిజానికి ప్రభుత్వం వేలం పాటలు నిర్వహిస్తేనే ఎకరం రూ.60 కోట్ల దాకా పలికింది. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో ఎకరం ధర రూ.1.12 కోట్లు, రూ.1.88 కోట్లు ఉంది. పటాన్‌చెరులో రూ.1.88 కోట్లు, రామచంద్రాపురంలో రూ.2.01 కోట్లు, తెల్లాపూర్‌లో రూ.3.77 కోట్లుగా ఉంది. ఇక్కడ కొన్ని ప్రాంతాల్లో మార్కెట్ విలువల కంటే పదింతలు నడుస్తున్నది. ఇలాంటి పరిణామాలను పరిగణనలోకి తీసుకొని మార్కెట్ విలువలను రివిజన్ చేస్తున్నట్లు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారి ఒకరు ‘దిశ’కు వివరించారు.సమాంతరంగా రేట్లుజాతీయ, రాష్ట్ర రహదారులపై మండలం యూనిట్‌గా రేట్లను రూపొందించనున్నట్లు తెలిసింది. ఉదాహరణకు శ్రీశైలం హైవేపై తుక్కుగూడ, మంఖాల్, శ్రీనగర్, ఇమాంగూడలన్నీ మహేశ్వరం మండల పరిధిలోనివే. అయితే.. హైవే పైనున్న భూముల ధరల్లో వ్యత్యాసం ఉన్నది. ఇప్పుడు ఆ మండల పరిధిలోని భూముల ధరలన్నీ ఒకే విధంగా ఉండేలా చేస్తున్నారు. అలాగే కందుకూరు, కడ్తాల, ఆమనగల్లు మండలాల్లోనివి.. విజయవాడ రహదారిపైన కూడా చౌటుప్పల్, చిట్యాల మండలాలు యూనిట్లుగా ధరలు ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల్లోనూ రేట్లు సమాంతరంగా ఉండేటట్లు చూడాలని ఉన్నతాధికారుల నుంచి సబ్ రిజిస్ట్రార్లకు మౌఖిక ఆదేశాలందాయి. దీనిని బట్టి చూస్తుంటే ఇటీవల బాగా అభివృద్ధికి జరిగిన ప్రాంతాల్లో భారీగానే ధరలు పెరిగే అవకాశం ఉంది. పల్లె, పట్నం అనే తేడా లేకుండా డెవలప్‌మెంట్ యాంగిల్‌లోనే ధరలు నిర్ణయించనున్నారు. కొన్ని ప్రాంతాల్లో రూ.కోట్లు పలికే భూముల ధరలు కనీసం 30 నుంచి 40 శాతం పెరిగే చాన్స్ ఉంది.ప్రస్తుత వ్యవసాయ భూముల ధరలు(ఎకరం. రూ.లక్షల్లో)జిల్లా మండలం గ్రామం మార్కెట్?విలువరంగారెడ్డి కడ్తాల కడ్తాల 39.20రంగారెడ్డి కేశంపేట సంగెం 5.06రంగారెడ్డి గండిపేట కోకాపేట 341.25రంగారెడ్డి గండిపేట పుప్పాలగూడ 455.00మేడ్చల్ ఘట్?కేసర్ అంకుషాపూర్ 34.30సంగారెడ్డి అమీన్?పూర్ అమీన్?పూర్ 168.00సిద్దిపేట మర్కుక్ ఎర్రబెల్లి 2.70సిద్దిపేట మర్కుక్ పాములపర్తి 5.25వికారాబాద్ బంట్వారం బంట్వారం 3.75(ఈ విలువలు 50 నుంచి 100 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ఓ సబ్ రిజిస్ట్రార్ స్పష్టం చేశారు)

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం:మంత్రి లోకేష్ భరోసా




ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు.మంత్రిగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ ను బుధవారం డీపీఆర్‌టీయు రాష్ట్ర నాయకత్వం కలుసుకొని పూల బొకే అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఈ దఫా జరిగిన ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందించడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంత్రి లోకేష్‌కు డీపీఆర్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు డి.శ్రీను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు అందజేశారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తగ్గించి, బోధనకు పరిమితం చేయాలని కోరారు. 117 జీవో రద్దు చేయాలని ,ప్రాథమిక పాఠశాలలను విడిగా నిర్వహించాలని, హై స్కూల్ ప్లస్ టు వ్యవస్థను బలోపేతం చేయాలని ,డీఎస్సీ 2004న సకాలంలో పూర్తి చేయాలని, 2024-25 పాఠశాల నిర్వహణ గ్రాంట్లను తక్షణమే విడుదల చేయాలని సంఘ నాయకులు వినతి పత్రంలో కోరారు. ఎన్టీఆర్ జిల్లా డిపిఆర్టియు అధ్యక్షులు ప్రభాకర్ ,గుంటూరు జిల్లా అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ తదితరులు మంత్రి లోకేష్ కి వినతి పత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

# ఏపీకి పొంచివున్న తుఫాన్

ద



బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడనుంది. ఇది క్రమంగా అల్పపీడనంగా మారడానికి అనుకూల వాతావరణం నెలకొంది. అల్పపీడనంగా మారిన అనంతరం 72 గంటల్లో ఏపీ వైపు కదులుతుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.బంగాళాఖాతం పశ్చిమ- మధ్య వాయవ్య దిశలో దక్షిణ ఒడిశా తీరం వెంబడి ఈ అల్పపీడనం ఏర్పడొచ్చు. దీని ప్రభావంతో ఈ నెల 28వ తేదీ నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడటానికి అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర, మధ్య కోస్తా తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదవుతుంది.శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంటుంది.అల్పపీడన ప్రభావంతో ఈ రాత్రికే శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లో చెదురుమదురు వర్షాలు పడొచ్చని వాతావరణం కేంద్రం అభిప్రాయపడింది. క్రమంగా అవి ఉధృత రూపాన్ని ధరిస్తాయని, ఈ నెల 29వ తేదీ వరకు చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షపాతం నమోదవుతుందని పేర్కొంది.కొద్దిరోజులుగా నైరుతి రుతుపవనాలు మందగించిన విషయం తెలిసిందే. చురుకుగా కదులుతాయని, రాష్ట్రమంతటా విస్తరిస్తాయని మొదట్లో అంచనా వేశారు గానీ అది సాధ్యపడలేదు. సముద్ర ఉపరితలం మీదుగా వ్యతిరేక దిశలో వీస్తోన్న బలమైన గాలుల వల్ల అవి కదలట్లేదని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. నైరుతి రుతుపవనాల వల్ల సంభవించిన లోటు వర్షాన్ని అల్పపీడనం భర్తీ చేయొచ్చని అంచనా వేస్తోన్నారు.